DATE: 13-03-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు


సంపుటి(Volume) : 2 సంచిక(Issue) : 255

పేజీలు - 08 వెల: రూ 5/-

prajamantalu.com

ఆదివారం 13 మార్చి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,




ఎమ్మెల్సీ కవితకు వినూత్నజన్మదిన శుభాకాంక్షలు
నేలపై నాణాలతో 12 అడుగుల చిత్రం చిత్రీకరణ 2లో



అభయహస్తం మహిళలకు శుభవార్త
డిపాజిట్ డబ్బులు వాపస్ చేయనున్న ప్రభుత్వం 2లో

# బాంబుల మోత

## ఉక్రెయిన్‌పై బాంబుల దాడులు

- శిథిలంగా మారుతోన్న ఒక్కో నగరం
- రష్యా దాడులతో జనం విలవిల
- ఉక్రెయిన్ యుద్ధానికి కానరాని పరిష్కారం
- చేష్టలుడిగిన ప్రపంచ దేశాల నేతలు
- యుద్ధాన్ని నివారించే చర్యల్లో ఐరాస విఫలం



కీవ్,మార్చి12: రష్యా అప్రతిహతంగా ఉక్రెయిన్‌పై బాంబులు, క్షిపణులతో విరుచుకుపడుతోంది. దాడులు మొదలై శనివారంనాటికి 17వ రోజుకు చేరుకుంది. ఉక్రెయిన్‌లోని ఏ వైపు నుంచి చూసినా క్రమంగా ఆ దేశం బలహీనపడుతున్న దృశ్యాలే కనిపిస్తున్నాయి. ఇది 'వినాశకరమైన యుద్ధం'గా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ గట్టిగా చెబుతున్నారు. ఏ టౌన్ చూసినా సిటీ పరిస్థితి చూసినా బాంబు మోతలతో దద్దరిల్లుతున్నాయి. భయాలు, కనీస అవసరాల కొరత ఒకే మాదిరిగా కనిపిస్తున్నాయి.

- మిగతా 2లో

## భవననిర్మాణానికి శంకుస్థాపనలో సీజే జస్టిస్ ఎన్వీ రమణ

హైదరాబాద్,మార్చి12: జహైదరాబాద్: హైదరాబాద్ ఆర్బిట్రేషన్ సెంటర్ ప్రపంచ ఖ్యాతి సాధించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. ఈ కేంద్రం వల్ల హైదరాబాద్‌కు మరింత పేరు వస్తుందన్నారు. భవన నిర్మాణానికి గచ్చిబౌలిలో విలువైన భూమి కేటాయించిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. హైటెక్స్‌లోని ఐకియా వెనుక ఉన్న 3.7 ఎకరాల్లో ఆర్బిట్రేషన్ మీడియేషన్ సెంటర్ శాశ్వత భవన నిర్మాణానికి జస్టిస్ ఎన్వీ రమణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీజేఐ మాట్లాడుతూ.. ఇప్పటికే హైదరాబాద్‌లో అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం కొనసాగుతున్నదని చెప్పారు. సింగపూర్ మాదిరిగా హైదరాబాద్ కేంద్రం కూడా ప్రపంచ ఖ్యాతి పొందాలని ఆకాంక్షించారు. వచ్చే ఏడాది ఈ సమయానికి భవనం పూర్తి కావాలని ఆశించారు. ఐఏఎంసీ ప్రతిపాదనను సీఎం కేసీఆర్‌కు చెప్పగానే వెంటనే ఒప్పుకున్నారని, అంతే త్వరగా దానికోసం ఓ తాత్కాలిక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారన్నారు. మధ్యవర్తిత్వం వల్ల చాలా సమస్యలు పరిష్కారమవుతాయని నాతోపాటు కేసీఆర్ కూడా నమ్ముతారని చెప్పారు. నేడు ఈ భవన నిర్మాణానికి భూమిపూజ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దీనికోసం రూ.50 కోట్లు కేటాయించారని సీజేఐ వెల్లడించారు. ఆర్బిట్రేషన్ మీడియేషన్ భవన నిర్మాణానికి సహకరించిన సీజేఐ ఎన్వీ రమణ, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ లావు నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ హిమాకోహ్లి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీశ్‌చంద్‌రశర్మ, ఐఏఎంసీ ట్రస్టీలైన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ లావు నాగేశ్వర్‌రావు, సుప్రీంకోర్టు

## ఆర్బిట్రేషన్ సెంటర్‌తో హైదరాబాద్‌కు

# ప్రపంచ ఖ్యాతి



రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ ఆర్వీ రవీంద్రన్, మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

- మిగతా 2లో


### ప్రముఖ గేయ రచయిత

## కందికొండ మృతి

అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస

కందికొండ మృతిపై సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి

సినీ, రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి



హైదరాబాద్,మార్చి12: ప్రముఖ గేయ రచయిత కందికొండ(49) అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందారు.

- మిగతా 2లో

### మండలి ఛైర్మన్ ఎన్నిక నోటిఫికేషన్

హైదరాబాద్,మార్చి12: తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ ఎన్నిక కోసం శనివారం నోటిఫికేషన్ విడుదలైంది. ఈనెల 14న ఛైర్మన్ ఎన్నిక జరుగనుంది. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. గుత్తా సుఖేందర్ రెడ్డికే మరోమారు కౌన్సిల్ ఛైర్మన్‌గా సీఎం కేసీఆర్ అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలో గుత్తా నామినేషన్ వేయనున్నారు. దీంతో ఆయనే మళ్లీ మండలి ఛైర్మన్‌గా ఎన్నికవుతారు. మండలిలో టిఆర్‌ఎస్‌కు బలం ఉండడంతో ఎన్నికేకగ్రీవం కానుంది.

### అసెంబ్లీలో కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య

# వాడీవేడి చర్చ

## విద్యారంగానికి కేటాయింపులపై వాదోపవాదాలు

- ప్రభుత్వం చేసే మంచి పనులను కూడా ఒప్పుకోరా అన్న కేటీఆర్
- గత 60 ఏళ్లతో పోల్చితే ఎన్నో రెట్ల నిధులుపెంచామని వెల్లడి
- భట్టి విక్రమార్క విమర్శలపై మండిపడ్డ మంత్రి

నిధులు మళ్లింపు చేస్తున్నారని మండిపడ్డ మల్లు భట్టి



హైదరాబాద్,మార్చి12: శాసన సభ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య వాడీవేడి చర్చ జరిగింది. అసెంబ్లీలో విద్యారంగ కేటాయింపులపై మంత్రి కెటిఆర్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కల మధ్య చిన్నపాటి వాదం జరిగింది. విద్యారంగానికి కేటాయింపులు తక్కువగా ఉన్నాయని భట్టి చేసిన వ్యాఖ్యలపై మంత్రి కేటీఆర్ విమర్శలు గుప్పించారు. భట్టి విమర్శలు తప్ప.. మంచిని గుర్తించడం లేదని తప్పుబట్టారు. 60 ఏళ్లలో

- మిగతా 5లో

### కంటోన్మెంట్ అధికారుల తీరుపై

# కేటీఆర్ గుస్సా

ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే కరెంట్, నీళ్లు బంద్ చేస్తాం


అసెంబ్లీ వేదికగా మరోమారు కేంద్రం తీరుపై ఆగ్రహం



హైదరాబాద్,మార్చి12: కంటోన్మెంట్‌లో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండా కేంద్రం అడ్డుపుల్లలు వేస్తోందని, అక్కడ రహదారులను మూసేస్తోందని మంత్రి కెటిఆర్ మరోమారు కేంద్రంపై ధ్వజమెత్తారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కంటోన్మెంట్‌కు నీళ్లు,కరెంట్ బంద్ చేస్తామని హెచ్చరించారు. అసెంబ్లీలో సమావేశాల్లో భాగంగా శనివారం రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో

- మిగతా 5లో

## ప్రజానాడి




### కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిపై

# కాంగ్రెస్ దృష్టి

నేడు సీడబ్ల్యూసీ సమావేశం ఏర్పాటు



న్యూఢిల్లీ,మార్చి12: దేశంలో ఇటీవల జరిగిన 5 రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలకు ఫలితాల విడుదలైన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమి పాలైంది. మిగిలిన 4 రాష్ట్రాల విషయాన్ని పక్కనపెడితే.. తన పాలనలో ఉన్న పంజాబ్‌లో సైతం ఆ పార్టీకి ఘోర పరాభవం ఎదురైన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో ఆ పార్టీకి చెందిన సీఎం చరణ్ జిత్ సింగ్ చన్నీ రెండు చోట్ల పోటీ చేసి రెండు చోట్లా ఓడిపోగా.. పీసీసీ చీఫ్ నవజ్యోత్ సింగ్ సిద్దూ కూడా ఓటమిపాలయ్యారు. అన్నింటా ఓటమి నేపథ్యంలో.ఈ ఓటమికి

- మిగతా 2లో



### కేసీఆర్ నియంత పాలనకు

# చరమగీతం

రాష్ట్రంలోనూ డబుల్ ఇంజన్ పాలనరావాల్సిందే

కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన బండి సంజయ్

కరీంనగర్/హైదరాబాద్,మార్చి12: తెలంగాణలో కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడే వరకూ తమ పార్టీ కార్యకర్తలంతా నిర్విరామంగా కొట్లాడుతారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు తీసుకొస్తామని, ఏ సమయంలో ఎన్నికలు వచ్చినా బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేలా కార్యకర్తలు పోరాడుతున్నారని అన్నారు. ఎంత మంది పీకేలు వచ్చినా.. కేసీఆర్ ప్రభుత్వాన్ని కాపాడలేరని, మరో 20 ఏండ్లు బీజేపీకి ఢోకా లేదని పీకేనే చెప్పారని గుర్తు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా బండి సంజయ్‌ను కరీంనగర్ జిల్లా

- మిగతా 2లో

### ఢిల్లీ గోకుల్‌పురిలో

# భారీ అగ్నిప్రమాదం

గుడెసెలు తగలబడి ఏడుగురు సజీవదహనం

బాధితులకు సీఎం కేజ్రీవాల్ పరామర్శ

ఒక్కో కుటుంబానికి పదిలక్షల పరిహారం ప్రకటన



న్యూఢిల్లీ,మార్చి12: దేశ రాజధాని ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఢిల్లీలోని గోకుల్‌పురి ప్రాంతంలో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ అగ్నిప్రమాదంలో ఏడుగురు సజీవ దహనం అయ్యారు.ఈ అగ్నిప్రమాదంలో 30 మురికివాడలు కాలి బూడిదయ్యాయి.శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో గోకుల్‌పురి వాసులు అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి అగ్నిప్రమాద ఘటన గురించి తెలిపారు.13 అగ్నిమాపక శకటాలు

- మిగతా 5లో

# బాంబుల మోత

మొదటిపేజీ తరువాయి..

కీవ్ మిలటరీ వైమానిక కేంద్రాన్ని తాకిన రష్యా క్షిపణలు, రన్‌వే ధ్వంసంఉక్రెయిన్ నైరుతి దిశలో ఉన్న మైకోలైవ్‌లో శనివారం ఉదయం బాంబుల మోతలు హోరెత్తాయి. దక్షిణాన ఉన్న మెలిటిపోల్‌లోనూ ఇదే పరిస్థితి. రష్యా చేతుల్లోకి జారిపోయిన తొలి టౌన్ ఇది. తాము చెప్పినట్టు వినలేదని, సమాచారం ఇవ్వడానికి నిరాకరించడానే కారణంగా మేయర్ ఇవాన్ ఫెడొరోవ్‌ను రష్యన్లు ఆయన కార్యాలయం నుంచి వెంటబెట్టుకుపోయినట్టు వార్తలు వెలువడ్డాయి. తలపైన బ్యాగ్ పెట్టుకుని ఆయన అక్కడ్నించి కదిలారు. ఆయనను రష్యా కిడ్నాప్ చేసినట్టు ఉక్రెయిన్ ఆరోపించింది. మరియుపోల్‌లో ఆకలికేకలు, తాగడానికి నీళ్లు లేక మంచును కరిగించుకుంటున్న దృశ్యాలు, వంట చేసుకునేందుకు కట్టెలు పోగుచేసుకోవడం, సామూహిక



ఖననాలు వంటి దృశ్యాలు కనిపిస్తున్నట్టు చెబుతున్నారు. ఈ పరిస్థితి దక్షిణ ఉక్రెయిన్‌కే పరిమితం కాలేదు. ఉత్తరాన ఉన్న చెర్నిహివ్‌లో 3 లక్షల మంది ప్రజలు నివసిస్తుంటారు. యుద్ధం రావడం, అప్రతిహతంగా బాంబులు కురుస్తుండటంతో తీవ్రమైన వేడిగాలులతో జనం విలవిల్లాడుతున్నారు. గ్యాస్, విద్యుత్, నీటి సరఫరాలను ఇక్కడ నిలిపివేశారు. జనం సైతం... ఏళ్ల తరబడి యుద్ధం తరువాత సిరియాలో తలెత్తిన పరిస్థితితో ప్రస్తుతం ఉక్రెయిన్ పరిస్థితిని పోల్చి మాట్లాడుతున్నారు.

మరోవైపు ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం మొదలై పక్షం రోజులైనా ముగింపు ఎప్పుడో తెలియడం లేదు. ప్రపంచ దేశాలు కూడా దీనికి సంబంధించిపెద్దగా స్పందించడం లేదు. ఈ క్రమంలో అటు ఉక్రెయిన్ తీవక్రంగా నష్టపోతోంది. ఈ క్రమంలో దానిపై ఆధారపడ్డ దేశాలు కూడా నష్టపోతున్నాయి. పుతిన్ బలగాలను ఉక్రెయిన్ సైన్యం, పౌరులు కలిసికట్టుగా ఎదిరిస్తున్నా. లాభం లేకుండా పోతున్నది. ఉక్రెయిన్ నష్టం మూటగట్టుకుంటున్నా ముగింపునకు చర్యలు తీసుకోవడం లేదు. ఉక్రెయిన దేశంలోని ఒక్కో నగరాన్ని, పట్టణాన్ని వ్యూహాత్మక ప్రాంతాలను రష్యా తమ ఆధీనంలోకి తెచ్చుకుంటున్నది,. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీకి ఇంకా అమెరికా, నాటోపై ఆశ చావలేదు. ఓ వైపు ఉక్రెయిన్‌లో యుద్ధ బీభత్సం సృష్టిస్తూనే రష్యా మరోపక్క చర్చలు జపం చేస్తోంది. రష్యా చర్యను ఇప్పటికే మెజార్టీ దేశాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఐక్యరాజ్య సమితి వేదికగా దాడిని ఖండించాయి కూడా. దీనిపై సమితి తీర్మానం కూడా చేసింది. పశ్చిమ దేశాలు అత్యంత కఠినమైన ఆర్థిక ఆంక్షలతో పుతిన్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఆంక్షలతో రష్యా ఇప్పుడు ఆర్థికంగా, రాజకీయంగా, న్యాయపరంగానూ ప్రపంచంలో ఒంటరైనా తన యుద్ధాన్ని ముగించడం లేదు. ఉక్రెయిన్‌పై దాడిని ప్రపంచమంతా ఖండిస్తున్నా వ్లాడిమీర్ పుతిన్ మాత్రం వెనక్కి తగ్గట్లేదు. తగ్గే అవకాశాలు కూడా కనిపించట్లేదు. ఈ యుద్ధానికి ముగింపు ఎలా ఉండబోతోందో ఊహించటం కష్టంగగా మారింది. అంతర్జాతీయ వ్యవహారల నిపుణులు వివిధ రకాల అంచనాలకు వచ్చారు. ఉక్రెయిన్ మౌళిక సదుపాయాలను ఒక్కొక్కటిగా రష్యా ధ్వంసం చేస్తోంది. రాజధాని కీవ్ రష్యా స్వాధీనంలోకి రావటానికి ఎంతో సమయం పట్టదు. అధ్యక్షుడు జెలెన్‌స్కీని చంపటమో, దేశం విడిచి పారిపోయేలా చేయటమో చేస్తారు. తరువాత అక్కడ తమ కీలుబొమ్మ ప్రభుత్వం ఏర్పడుతుంది. రష్యా తన దాడులను మరింత ఉధృతం చేసి కీవ్‌ను స్వాధీనం చేసుకోవచ్చు. ఉక్రెయిన్‌ను నియంత్రించటానికి రష్యా బలగాలు మరికొంత కాలం అక్కడే తిష్టవేస్తాయి. క్రమంగా రష్యాకు అది మరో బెలారస్ అవుతుంది. ఇందులో పుతిన్ విజయం సాధించవచ్చు. మరోవైపు రష్యా దాడిని తిప్పికొట్టేందుకు వేలాదిగా ఉక్రేనియన్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. యుద్ధం చేసేందుకు సిద్ధమైన పౌరుల చేతికి సైన్యం ఆయుధాలు అందించింది. కనుక చాలా కాలం దేశంలో తిరుగుబాట్లు తప్పవు. ఫలితంగా, రష్యా, అమెరికా అధిపత్య పోరులో ఉక్రెయిన్ రావణ కాష్టంలా కాలుతూనే ఉంటుందన్న అంచనాలు ఉన్నాయి. ఈ పరిస్థితులలో దౌత్య పరిష్కారానికి ఇంకా అవకాశం ఉంది. ఇప్పటి వరకు జరిగిన చర్చల్లో పురోగతి లేకపోవచ్చు కానీ భవిష్యత్‌లో ఏదైనా సాధ్యమే. ఐతే, ఇది పూర్తిగా పశ్చిమ దేశాల చేతిలోనే ఉంది. ఆంక్షలు తొలగించాలంటే రష్యా అధ్యక్షుడితో ఎలాంటి ఒప్పందం కుదుర్చుకుంటారనేది ముఖ్యం. ఒకవేళ ఈ యుద్ధంలో పుతిన్ ఓటమి పాలయ్యే పరిస్థితే వస్తే మరింత తెగించే అవకాశం ఉంది. అణ్వాయుధాలను ప్రయోగించవచ్చు. ఇప్పటికే పుతిన్ తన అణు బలగాలను అత్యున్నత స్థాయిలో అప్రమత్తం చేశారు. తమపై అణు దాడిని నిరోధించేందుకు వాటిని సిద్ధంగా చేసినట్టు చెప్పారు. కానీ ఇప్పటి వరకు పుతిన్ ఏదీ చెప్పింది చెప్పినట్టు చేయలేదని ఇటీవలి పరిణామాలను చూస్తే అర్థమవుతుంది. పుతిన్ మద్దుతో ఎదిగిన రష్యాలోని కుబేరులు యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నారు. వేలాది మంది రష్యన్ ప్రజలు వీధుల్లోకి వచ్చి ఇప్పటికే నిరసన తెలుపుతున్నారు. దేశంలో సైనిక పాలన విధిస్తారనే వార్తలు కూడా చక్కర్లు కొడుతున్నాయి. మరోవైపు ఈ యుద్ధం రష్యాను బాగా కుంగదీస్తుంది. ఆంక్షలతో ఆ దేశం తీవ్రంగా దెబ్బతింటుంది. పుతిన్ పట్ల ప్రజా వ్యతిరేకత పెరుగుతుంది. చైనా జోక్యం చేసుకుంటుంది. రాజీ చేసుకోవాలని రష్యాపై ఒత్తిడి తెస్తుంది. యుద్ధం ఇంకా ముదిరితే రష్యా చమురును, గ్యాస్‌ను తాను కొనబోనని బెదిరిస్తుంది. దీంతో పుతిన్ ఇందులో నుంచి బయటపడే మార్గం కోసం వెతుకుతాడు. జెలెన్ స్కీని స్థానంలో తన తోలుబొమ్మ ప్రభుత్వాన్ని ప్రతిష్టించటానికి ముందు రష్యా దళాలు నెమ్మదిగా మొత్తం ఉక్రెయిన్‌పై నియంత్రణ సాధిస్తుంది. ఆ సమయానికి ఉక్రెయిన్ ప్రజలు యుద్ధంతో విసిగి వేసారి పోతారు. అప్పుడు వారు రాజీ మార్గాన్ని ఎంచుకోవచ్చు. అప్పుడు వివిధ దేశాలతో రష్యా సంబంధాలు మారుతాయి. భద్రతకు సంబంధించి యూరప్ దేశాల వైఖరి కూడా పూర్తిగా మారుతుంది. అలాగే రష్యా కూడా కోలుకోవడానికి చాలాకాలం పట్టవచ్చు.

## కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిపై

# కాంగ్రెస్ దృష్టి

మొదటిపేజీ తరువాయి..

బాధ్యులు ఎవరు అంటూ పార్టీ సీనియర్లు కాస్తంత గట్టిగానే గళం విప్పారు. వీరిలో కేంద్ర మాజీ మంత్రి గులాం నబీ ఆజాద్ స్వరం రీసౌండ్ ఇచ్చింది. ఫలితంగా సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఏర్పాటు చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. నేడుసీడబ్ల్యూసీ సమావేశం జరగనుందని ఏఐసీసీ నుంచి ఓ ప్రకటన వెలువడింది. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో జరిగే సీడబ్ల్యూసీ భేటీలో పార్టీ ఓటమికి గల కారణాలపై పార్టీ చర్చించనుంది.

## ప్రముఖ గేయ రచయిత

# కందికొండ మృతి

మొదటిపేజీ తరువాయి..

గొంతు క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. అయితే ఆసుపత్రి ఖర్చులు భారీగా చెల్లించాల్సి వస్తుండటంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవలే కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ సాయం చేశారు. కందికొండ స్వస్థలం వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లి గ్రామం. ఆయన చదువుకునే రోజుల నుంచే పాటలు రాయడం నేర్చుకున్నారు. ఇంటర్ చదివేటప్పుడు చక్రితో పరిచయం ఏర్పడింది. మొదట్లో జానపద గీతాలు రాసిన కందికొండ సినీ సంగీత దర్శకుడైన చక్రి సాన్నిహిత్యంతో సినిమా సాహిత్యం వైపు మొగ్గు చూపారు. తొలిసారిగా చక్రి సంగీత దర్శకత్వం వహించిన



'ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం' చిత్రంలో 'మళ్లి కూయవే గువ్వా' పాట రచనతో సినీ సాహిత్యంలో అడుగుపెట్టారు. దర్శకుడు పూరీ జగన్నాథ్ వరుస అవకాశాలతో పాటలు రాసి గేయరచయితగా నిలదొక్కుకున్నారు. కందికొండ సినీరంగంలో అడుగుపెట్టిన నాటి నుంచి పన్నెండేళ్ళ సినీ ప్రస్థానంలో వేయికి పైగా పాటలు రాశారు. తెలంగాణ నేపథ్యంలో ఎన్నో జానపద గీతాలు కూడా రచించారు. ఆయన బతుకమ్మ నేపథ్యంలో రాసిన పాటలు ప్రతి గ్రామంలోనూ మార్మోగాయి. ఆయన పాటలే కాదు కవిత్వం రాయడంలోనూ దిట్ట. తెలంగాణ యాసలో మనసుకు హత్తుకునేలా కవిత్వం రాయటం ఆయన ప్రత్యేకత. మట్టిమనుషుల వెతలను, పల్లె బతుకు చిత్రాన్ని కథలుగా రచించి ఆయన కథకుడిగా కూడా విశేష ఆదరణ పొందారు. కందికొండ యాదగిరి మరణం పట్ల ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత కొద్దికాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కందికొండ మృతికి సీఎం కేసీఆర్ సంతాపం తెలిపారు. తెలంగాణ సబ్బండ వర్గాల సంస్కృతిని తన పాట ద్వారా అజరామరంగా నిలిపిన, వరంగల్ బిడ్డ కందికొండ మరణం, తెలంగాణ సాహిత్య లోకానికి సబ్బండ వర్గాలకు తీరని లోటని సీఎం అన్నారు. పాటల రచయితగా తెలుగు సినీ సాహిత్య రంగంలో తనదైన ముద్రను సృష్టించిన తెలంగాణ బిడ్డ కందికొండ అని సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. కందికొండను కాపాడుకునేందుకు ప్రభుత్వం పలు ప్రయత్నాలు చేసినా ఫలించకపోవడం దురదృష్టమని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సీఎం కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సినీ,రాజకీయరంగ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని ప్రకటించారు.

## కేసీఆర్ నియంత పాలనకు

# చరమగీతం

మొదటిపేజీ తరువాయి..

నేతలు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకేనని, సామాన్య కార్యకర్త అయిన తనను జాతీయ నాయకత్వం గుర్తించేలా చేసింది కరీంనగర్ కార్యకర్తలేనని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా తాను ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటానని చెప్పారు.

తెలంగాణలో కేసీఆర్ నియంత పాలన సాగుతోందని, దానిని గద్దె దించేందుకు



బీజేపీ కార్యకర్తలు కొట్లాడుతున్నారని బండి సంజయ్ అన్నారు. ఎన్ని రకాలుగా అణచివేతలకు గురి చేసినా.. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. బీజేపీ కార్యకర్తలకు స్వార్థం ఉండదని, తమ కోసం కాకుండా రాష్ట్ర, జాతి ప్రయోజనాల కోసం కొట్లాడుతారని అన్నారు. యూపీలో సీఎం యోగి ఆదిత్యనాథ్ ను రెండోసారి అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి కార్యకర్త ఎంతో కృషి చేశారని అన్నారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదని ప్రజల సంక్షేమమే ప్రధానమని చెప్పారు. ఉక్రెయిన్ లో చిక్కుకున్న తెలుగు విద్యార్థులు.. ప్రధాని మోడీ కృషితో స్వస్థలాలకు చేరినా సీఎం కేసీఆర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదని బండి సంజయ్ అన్నారు. రాష్ట్రానికి కేంద్రం ఇస్తున్న నిధులను కేసీఆర్ సర్కారు దుర్వినియోగం చేస్తూ ఆయన రివర్స్‌లో కేంద్రాన్ని బద్నాం చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో ప్రజలు బీజేపీకి ఒక్క చాన్స్ ఇస్తే డబుల్ ఇంజన్ అభివృద్ధిని చేసి చూపిస్తామని చెప్పారు. ఇదిలావుంటే ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ గుండె ఆగిపోయినంత పని అయ్యిందని బీజేపీ నేత మురళీధర్‌రావు వేరుగా అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ శాశ్వతంగా ఆసుపత్రిలోనే గడుపవలసిన పరిస్థితులు దగ్గర పడుతున్నాయన్నారు. హిందూ ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుంకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వేలాది ఎకరాల భూములను టీఆర్ఎస్ నాయకులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ రాజ్యాంగం మార్చాలని పిచ్చి కూతలు కూస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడవలసిన తరుణం దగ్గరలో ఉందని చెప్పారు. నిర్మల్, భైంసా, ఆదిలాబాద్‌లలో మత కల్లోలాలు పెరిగిపోయాయని, పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం సరికాదని మురళీధర్‌రావు తప్పుబట్టారు.

# తెలంగాణకు వైఎస్ ఒరగబెట్టిందేమీ లేదు

## ఆయన పక్కా తెలంగాణ వ్యతిరేకి
## వైఎస్ షర్మిల విమర్శల్లో అర్థం లేదు: బండా

నల్లగొండ,మార్చి12: సమైక్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి తెలంగాణకు ఒరగబెట్టింది ఏమీ లేదని, ఆయన పక్కా తెలంగాణ విరోధి అని నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అన్నారు. ఆయన కుమార్తె వైఎస్ షర్మిల నల్లగొండ జిల్లాలో పాదయాత్ర చేస్తూ అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ రావొద్దని కోరుకున్న వారిలో మొదటి స్థానంలో వైఎస్, ఆయన కుటుంబం ఉండేదని శనివారం నల్లగొండలో మీడియా సమావేశంలో దుయ్యబట్టారు.

రాజశేఖర్ రెడ్డి ఏదో గొప్ప అభివృద్ధి చేశాడని, రాజన్న రాజ్యం లోనే అభివృద్ధి జరిగిందంటూ వైఎస్ షర్మిల ఊకదంపు ఉపన్యాసాలతో ఊదరగొట్టడం తగదని బండా నరేందర్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ అభివృద్ధిని పణంగా పెట్టిన వైఎస్సార్.. రాయలసీమకు నిధులు దోచుకుపోయాడని ఆరోపించారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో దేశానికి ఆదర్శవంతంగా పాలన సాగుతున్నదన్నారు. కేసీఆర్ అభివృద్ధి, ప్రజలకు అందించే సంక్షేమ ఫలాలను యావత్ భారతదేశం పొగుడుతున్నదని గుర్తుచేశారు.

95 శాతం ఉద్యోగాలు స్థానికులకు రావాలనే ఉద్దేశంతోనే ఇన్నాళ్లూ ముఖ్యమంత్రి ఉద్యోగ నియామకాలపై కసరత్తు చేసారని, ఇది తెలియని వైఎస్ షర్మిల అడ్డగోలుగా మాట్లాడటాన్ని బట్టి ఆమెకు విషయ పరిజ్ఞానం లేదని తెలుస్తున్నదని విమర్శించారు. అసలు షర్మిలకు తెలంగాణకు ఏమిటి సంబంధం? ఇలాంటి వ్యక్తులను ఈ గడ్డపై ఇంకా తిరగనివ్వడమే ఇక్కడి ప్రజలు చేస్తున్న తప్పా..? అని ప్రశ్నించారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుంది అని ఆయన హితవుపలికారు. మీడియా సమావేశంలో టీఆరెస్ నేతలు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, అలంకుంట్ల మోహన్ కూడా పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీ కవితకు వినూత్నజన్మదిన శుభాకాంక్షలు

## నేలపై నాణాలతో 12 అడుగుల చిత్రం చిత్రీకరణ

హైదరాబాద్,మార్చి12: సీఎం కేసీఆర్ ముద్దుల తనయ.. నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు పుట్టిన రోజు జరుపుకోనున్నారు. కవిత జన్మదినం సందర్భంగా నిజామాబాద్ లో నేలపై కాయిన్స్ 12 అడుగుల వినూత్నంగా చిత్రించారు. శ్రీమతి కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రూపుదిద్దుకున్న ఈ చిత్రం పై 'హ్యాపీ బర్త్ డే కవితక్క అని రాసారు. నేలపై కాయిన్స్ ( నాణాలతో ) 12 అడుగుల వినూత్న చిత్రాన్ని నిజామాబాద్ కు చెందిన టీఆర్ఎస్ నాయకుడు పబ్బ సాయి ప్రసాద్ ఏర్పాటుజేశారు. ప్రతీ సారి వినూత్నంగా నిర్వహించే పబ్బ సాయిప్రసాద్ ఈసారి కూడా విభిన్నంగా బర్త్ డే విషెష్ చెప్పారు. హైదరాబాద్ కీ చెందిన ప్రఖ్యాత భారీ రంగోలీ చిత్రకారుడు విజయ్ భాస్కర్ చేతుల్లో శనివారం ఉదయం రూపుదిద్దుకున్న ఈ కళాఖండం తయారీలో మరో 5 గురు సహాయకులు పాల్గొన్నారు. ఈ చిత్రం ఏర్పాటు చేయడానికి 18000 నాణేలను ఉపయోగించారు 15 గంటలకు పైగా కళాకారులు శ్రమించారు. నిజామాబాద్ లోని ప్రముఖ భుమరెడ్డి కన్వెన్షన్ సెంటర్లో వేసిన ఈ చిత్రం వద్ద ఫోటోలు దిగేందుకు సందర్శకులు పోటీపడ్డారు.

# అభయహస్తం మహిళలకు శుభవార్త

## డిపాజిట్ డబ్బులు వాపస్ చేయనున్న ప్రభుత్వం

హైదరాబాద్,మార్చి12: రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలు పొదుపు చేసుకున్న అభయ హస్తం నిధులను ఆ మహిళలకు తిరిగి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, ఆయాశాఖల కార్యదర్శులు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల మంది డ్వాక్రా సంఘాల మహిళలు రూ.545 కోట్లు పొదుపు చేసుకున్నారు. అప్పట్లో అభయ హస్తం కింద రూ.500 కంట్రిబ్యూటరీ పెన్షన్ కోసం పొదుపు చేస్తూ వచ్చారు.



అయితే, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక.. ఆసరా పథకం కింద మొదట్లో రూ.వెయ్యి, ఇప్పుడు రూ.2016 మొత్తాన్ని పెన్షన్‌గా ఇస్తున్న విషయం తెలిసిందే. అప్పటి కంటే ఇప్పుడు అధిక మొత్తంలో పెన్షన్ వస్తున్నది. మహిళలు సైతం అభయహస్తం డబ్బులు తమవి తమకు కావాలని అడుగుతున్నారు. పొదుపు మహిళల కోరిక మేరకు ఆ నిధులను వారికి తిరిగి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ నిధులు సంబంధిత పేదరిక నిర్మూలన సంస్థ వద్దే ఉన్నాయి. అయితే, ఆ నిధులు మొత్తాన్ని వారికి తిరిగి ఇవ్వనున్నారు. రెండు మూడు రోజుల్లోనే ఆ నిధిని ఆయా మహిళల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు.

# రాష్ట్రంలో భారీ ఎత్తున చేపల పెంపకం

## మత్స్యకారులకు ప్రోత్సాహకాలతో పెరిగిన ఉపాధి
## అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి తలసాని

హైదరాబాద్,మార్చి12: రాష్ట్రంలో భారీ ఎత్తున చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. చేపలను, రొయ్యలను భారీ ఎత్తున పెంచుతున్నామని పేర్కొన్నారు. మత్స్యకారులకు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్‌ను అమలు చేస్తున్నామని చెప్పారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా చేపల పెంపకానికి ప్రోత్సాహంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తలసాని సమాధానం ఇచ్చారు. చేపల ఉత్పత్తిని పెంచడానికి, మత్స్యకారుల జీవనోపాధిని పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమైక్య ఆంధ్రలో మత్స్యకారులను పట్టించుకోలేదు. గత ప్రభుత్వాలు మత్స్యకారులను మరిచిపోయాయి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో అన్ని కులాలకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకున్నారు. మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ



చేపట్టామన్నారు. దీంతో ఇప్పుడు చేపల ఎగుమతిలో నంబర్‌వన్ స్థానంలో ఉన్నామని తెలిపారు. చేపలతో పాటు రొయ్యల పెంపకాన్ని కూడా చేపట్టామన్నారు. మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో 150 మొబైల్ వెహికల్స్‌ను మత్స్యకారులకు అందించామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. అంతకు ముందు సండ్ర వెంకట వీరయ్య, రసమయిబాలకిషన్ తదితరులు మాట్లాడారు. చేపల పెంపకం వల్ల వస్తున్న ప్రోత్సాహాలను ప్రవంసించారు. శనివారం అసెంబ్లీ సమావేశం ప్రారంభం కాగానే ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ క్రమంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు, అధికార పార్టీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రశ్నోత్తరాల సమయంలో రసమయి ప్రశ్నలు అడుగుతుండగా డిప్యూటీ స్పీకర్ పద్మారావు.. మైక్ కట్ చేసి ఎమ్మెల్యే గొంగడి సునీతకు మైక్ ఇచ్చారు. ఇంతలో దీనిపై రసమయి ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. సభలో మాట్లాడదాం అంటే మాట్లాడే అవకాశాలు రావు.. కనీసం ప్రశ్నలు అడిగే అవకాశం కూడా ఇవ్వకుంటే ఎలా? అని అసహనం వ్యక్తం చేశారు. ప్రశ్నలే అడగవద్దు అన్నప్పుడు తమకు ప్రశ్నలు ఎందుకు ఇవ్వడం అంటూ అసంతృప్తి వ్యక్తపరిచారు. తాను ప్రశ్నలే అడుగుతున్నానని వాదించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అయితే తమజిల్లాకు మేలు చేసిన మంత్రిని ప్రశంసించడం విధి అన్నారు. ఆయన వ్యాఖ్యలపై పద్మారావు స్పందిస్తూ.. తొందరగా ప్రశ్నలే అడగండి.. ప్రసంగాలు వద్దూ అంటూ వ్యాఖ్యలు చేశారు. గంటన్నరలో 10 ప్రశ్నలు పూర్తి చేసుకోవాలని చెప్పారు. దీంతో అసహనం వ్యక్తం చేస్తూ రసమయి తన కుర్చీలో సైలెంట్‌గా కూర్చుండిపోయారు.

## తన కుమారుడిపై కుట్రలు పన్నారు: వనమా రాఘవ కేసులో ఎమ్మెల్యే వనమా

హైదరాబాద్,మార్చి12: తన కుమారుడు వనమ రాఘవ అరెస్ట్, ఆపై జరిగిన పరిణామాలపై ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం అసెంబ్లీ లాబీలో చిట్‌చాట్ నిర్వహించిన ఎమ్మెల్యే... 'రెండు నెలలు అనారోగ్యంతో బాధపడ్డా. నేను లేని సమయంలో నా కుమారుడు రాఘవపై కొందరు కుట్రలు పన్నారు. టీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు కావలసిన నా కుమారుడి రాజకీయ భవిష్యత్‌ను ఆగం చేశారు. నేను ఆరోగ్యంగా ఉండుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. నియోజకవర్గంలో నిత్యం పర్యటిస్తున్నా. నా కుమరునిపై కుట్రలు చేసిన వారి బండారం త్వరలోనే బయటపెడుతాను. మా పార్టీ వాళ్ళతో పాటూ ఇతర పార్టీల వారు కూడా కుమ్మక్కయ్యారని అంటూ ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు ఆరోపణలు గుప్పించారు. కాగా.. ఖమ్మం జిల్లా పాల్వంచలో సంచలనం సృష్టించిన నాగ రామకృష్ణ కుటుంబం ఆత్మహత్యకు సంబంధించి వనమా రాఘవ 61 రోజుల పాటు జైల్లో ఉండి.. షరతులతో కూడిన బెయిల్ మంజూరు అవడంతో విడుదలైన విషయం తెలిసిందే. ఈ ఘటన తెలంగాణలో తీవ్ర దుమారం రేపింది.

# స్వరాజ్య పాదయాత్రకు సంఘీభావంగా బైక్ ర్యాలీ

**జనగామ మార్చి 12 (ప్రజామంటలు):** తెలంగాణలో 3 కోట్ల మంది బి.సి, ఎస్.సి, ఎస్.టి ల రాజ్యస్థాపన కై మార్చి 15 న జరిగే డా. విశారదన్ మహారాజ్ 10000



కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ప్రారంభసభకు సంఘీభావంగా జనగామ జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ శనివారం నిర్వహించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, అంబేద్కర్ నగర్, సంజయ్ నగర్, చౌరస్తా (అంబేద్కర్ విగ్రహం) వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా డి.ఎస్.పి. అధ్యక్షులు చిరంజీవి మహారాజ్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి కనకయ్య మహారాజ్, వివిధ మండలం అధ్యక్షులు శేఖర్ మహారాజ్, పరశురాం మహారాజ్. కిట్టయ్య మహారాజ్, ప్రభాకర్ మహారాజ్ పాల్గొన్నారు.

## ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి పెళ్లి రోజు అన్నదానం

జనగామ మార్చి 12 (ప్రజామంటలు): ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి, సరిత రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామలో అన్నదానం చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి ముఖ్య సలహాదారులు వంగ బీమ్ రాజ్ మాట్లాడుతూ....నిరంతరం ప్రజా సేవే లక్ష్యంగా సామాజిక సేవా




కార్యక్రమాల్లో ముందుండి తన వంతు సహకారం అందిస్తున్న ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి, సరిత రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా మహా అన్నదానం చేయడం హర్షదాయక మని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు బొట్ల సాయి, బింగి నరసింహులు, సుధాకర్, చందు, రాజు, కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ వితరణ


**జనగామ మార్చి 12 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో శనివారం క్లబ్ అధ్యక్షుడు లయన్ గట్టు శ్రీనివాస్ వివాహ మహోత్సవ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ఓబుల్ కేశపురం స్కూల్లో స్టడీ




మెటీరియల్ వితరణ చేశారు. ఆల్ ఇన్ వన్ దాదాపు 40 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జనగామ డైమండ్స్ అధ్యక్షులు లయన్ గట్టు శ్రీనివాసులు, గ్లోబల్ సర్వీస్ నెంబర్ లయన్ కృష్ణ జీవన్ బజాజ్, కార్యదర్శి లయన్ గందె వేణు, కోశాధికారి లయన్ బిజ్జాల నవీన్ కుమార్, లయన్ గొడిశాల శివరామకృష్ణ, శరీరాలు ఉపేందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఫాక్స్‌ను సందర్శించిన అప్కాబ్ చైర్మన్

**కొడిమ్యాల మార్చి 12 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని కేడిసిసి బ్యాంక్ పైన నిర్మిస్తున్న కార్యాలయ సమావేశ హాల్, చైర్మన్ గది నిర్మిస్తున్న పనులను అప్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు శనివారం పరిశీలించి పనులు జరుగుతున్న తీరును సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగారావు ను ఫోన్ లో అడిగి



తెలుసుకున్నారు. అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం, గోదాం ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. వారి వెంట వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, రైతు బంధు సమితి అధ్యక్షులు అంకం రాజేశం, ఫాక్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడే రాష్ట్ర స్థాయి విశిష్ట మహిళా పురస్కారాలు

**జనగామ మార్చి 12 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర స్థాయిలో విశిష్ట మహిళా పురస్కారాలు ఈనెల 13న హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు విశ్వకర్మ సాంస్కృతిక చైతన్య వేదిక, అధ్యక్షులు అయిలా సోమనర్సింహా చారి ఒక ప్రకటనలో తెలిపారు. పురస్కారాల ప్రదానోత్సవం ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ జరుగుతుందని తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులైన మహిళలు 25



మందికి ఈ పురస్కారాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎం.ఎల్.సి. సిరికొండ మదుసూదనా చారి, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్, నేషనల్ బి.సి. కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరవనున్నారని తెలిపారు.

### పాటకు ప్రాణం పోస్తున్న గాయకులు

# తొలుపునూరి రామచంద్రం

ప్రవహించేది పాట
పరవళ్ళు తొక్కుతూ సాగేది పాట
నిత్య నూతన స్రవంతి పాట



మాట కన్న బలమైన తూట ఘనమైన పాట. ప్రజల ప్రతిబింబం పాట. పుట్టినది మొదలు గిట్టె వరకు మానవుని సహజీవనంలో పెనవేసుకున్న బంధం,అనురాగ బంధం పాట. సప్తస్వరాలకు స్వరమాధురి పాట. ఇలా చెప్పుకుంటూ పోతే వర్ణించినలవి కావు. అలాంటి గొప్పతనం కలిగిన పాటను ప్రాణంగా భావించారు. ఆయుధంగా మలుచు కున్నారు. అనేక పాటలు గానం చేస్తూ అందరి చేత ప్రశంసలు పొందుతూ...పాటకు జీవం పోస్తున్న గాయకులు, జనగామ చెందిన తొలుపునూరి రామచంద్రం. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం శ్రీమాన్ నారాయణ పురంలో తొలుపునూరి లక్ష్మి, యాదగిరి దంపతులకు జన్మించిన రామచంద్రం ఎం.ఎ.బి.ఇడి విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఉన్నత విద్యనభ్యసించే రోజుల్లో పాటలు అంటే మక్కువ పెంచుకున్నారు. అనాటి రోజుల్లో ఆకాశవాణి పాటలకు ఆదరణ ఎక్కువగా ఉండేది. అ ప్రభావం రామచంద్రం మీద ఉంది. ఆకాశవాణి లో ప్రసార అయ్యే పాటలు ఎంతో ఆసక్తిగా విని గాయకుడుగా మారడానికి ఒక ఆయుధంలా ఉపయోగపడింది. రామచంద్రం నాన్న యాదగిరి వీది భాగవతాలు ఆడేవారు. నాన్న కళాప్రదర్శనలు ప్రత్యక్షంగా తిలకించిన రామచంద్రం చిన్ని హృదయంలో గూడు కట్టుకుంది. అలాగే స్వగ్రామంలో తెలుగు పండిట్ చందర్ జీ పాటలు, గొల్ల సుద్దులు, నాటికలు, బుర్రకథలు నేర్పడిలో అందే వేసిన చేయి. ఇలా కళారంగంలో గాయకుడిగా స్ఫూర్తి పొందడానికి ఉపయుక్తంగా మారింది. భక్త తుకారాం సినిమాలో ఘనా ఘనా సుందరా అనే పాట పోటీల్లో పాడితే ద్వితీయ బహుమతి రామచంద్రం అందుకున్నారు. పి.ఇ.టి. లక్ష్మినారాయణ స్మారకార్థం జనగామ ఎబివి హైస్కూల్ లో నిర్వహించిన పాటల పోటీల్లో దాశరథి కృష్ణమాచార్య రాసిన అ చల్లని సముద్రగర్భం పాట ప్రథమ బహుమతి వరించింది. ఈ నేపథ్యంలో రామచంద్రం ను పాట టైటిల్ తో నేటికి అందరు గౌరవంగా పిలుచుకుంటుంటారు. టీచర్ గా ప్రభుత్వం చేస్తున్న క్రమంలో జరిగే అన్ని సమావేశాల్లో తప్పనిసరిగా రామచంద్రం పాట తప్పనిసరిగా ఉండాల్సిందే.

ఈ సందర్భం తను సభ్యత్వం కలిగిన ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం లో ఒక గాయకునిగా మంచి గుర్తింపు వచ్చింది. ఆస్థాన గాయకుడిగా ఉపాధ్యాయ సంఘంలో స్థానం సంపాదించుకున్నారు. సుమధుర గాయకులు ఘంటసాల, సుప్రసిద్ధ గాయకులు ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం పాడిన పాటలు గీతాలు ఎక్కువగా పాటలు పాడి పాటలకు ప్రాణం పోస్తారు.

భలే మంచిరోజు పసందైన రోజు, స్నేహమేరా జీవితానికి వెలుగు నిచ్చే వెన్నెల, కలవకు చంద్రుడు ఎంతో దూరం అనేకమైన పాటలు రామచంద్రం గాత్రం నుండి వినాల్సిందే. కళాకారులను ఐక్యం చేసి కళలకు ప్రోత్సాహం కలిగించే ఉద్దేశంతో ఎర్పాటు చేసిన తెలంగాణ పెర్ఫార్మింగ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు గా కొనసాగుతున్న రామచంద్రం అనేక వేదికలపై, ఉత్సవాల్లో, వినాయక చవితి వేడుకల్లో వందలాది పాటలు పాడారు. పలు వేదికలపై సన్మానాలు అందుకున్నారు. రామచంద్రం ను నేటితరం గాయకులు స్ఫూర్తిగా తీసుకుని పోందుకు పోవలసిన అవసరం ఉంది.

**- గుడికందుల కృష్ణ**
**ప్రజామంటలు రిపోర్టర్**
**జనగామ**
**9440973305**

## ఫీల్డ్ అసిస్టెంట్లను తక్షణమే విధులలోకి తీసుకోవాలి

**- బండారి శేఖర్**

**చొప్పదండి మార్చి 12 (ప్రజామంటలు):** ఫీల్డ్ అసిస్టెంట్లను తక్షణమే విధులలోకి తీసుకోవాలని లేనిచో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండారి శేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎవ్వరు చలో హైదరాబాద్ పిలుపు ఇచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్ల అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు.

కరీంనగర్ జిల్లా,చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా కండిచారు. చొప్పదండి పోలీస్ స్టేషన్‌లో అరెస్టు అయి ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను పరామర్శించిన బండారి శేఖర్ వారితో కలిసి పోలీసుస్టేషన్ బయట నిరసన వ్యక్తం చేశారు.ఆయన బండారి శేఖర్ మాట్లాడుతూ.... గత రెండు సం.ల నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను మోసం చేస్తుందని మండిపడ్డారు. 2006 సం. నుండి చాలీచాలని వేతనాలతో




సైతం జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని క్షేత్ర స్థాయిలో అమలు పరిచేందుకు కీలకపాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే వేతనాలు పెరుగుతాయని, ఉన్న ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని ఎంతో ఆశ పడ్డ ఫీల్డ్ అసిస్టెంట్లకు నిరాశ ఎదురైంది అని అన్నారు. అరెస్టు అయిన వారిలో చొప్పదండి ఫీల్డ్ అసిస్టెంట్ల అధ్యక్ష,కార్యదర్శిలు ఆంజనేయులు, తిరుపతి, నాయకులు శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ ధర్నా

**మెట్‌పల్లి మార్చి 12 (ప్రజామంటలు):** మెట్‌పల్లి శాస్త్రి చౌరస్తా వద్ద అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెట్ పల్లి శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్నటువంటి 3816 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్ మెంట్ మరియు స్కాలర్ షిప్స్



ను వెంటనే విడుదల చేయాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ నెంబర్ ఊషణ అన్వేష్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 7 సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగా విద్యారంగ సమస్యలు ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన నీళ్లు, మన నిధులు, మన నియామకాలు మనకు చెందుతాయని అనేకమంది విద్యార్థులు ఆత్మబలిదానం చేస్తే ఏర్పడిన తెలంగాణ ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ లో విద్యారంగానికి అరకొర నిధులు కేటయించడం చాలా బాధాకరమని అన్నారు. పెండింగ్‌లో ఉన్న రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయని కారణంగా అనేకమంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కావడం జరుగుతుందన్నారు.అదే విధంగా ప్రభుత్వ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ ఊషణ అన్వేష్, జిల్లా కన్వీనర్ రాపాక సాయి, నగర కార్యదర్శి అవుల రాహుల్, నగర సంయుక్త కార్యదర్శులు అమృతచారి, సాగర, సందీప్, పవన్, రాజ్, బాల మల్లేష్, మనోజ్, అభిరక్ష్, మణితేజ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాధా గ్రానైట్స్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వొద్దని సంతకాల సేకరణ

### గుట్ట బకాసురులను తరిమికొట్టాలన్న పొన్నం శ్రీనివాస్



**చిగురుమామిడి మార్చి 12 (ప్రజామంటలు):** చిగురు మామిడి గ్రామ రెవెన్యూ శివార్లలో ఉన్నటువంటి 441 సర్వే నెంబర్ లో దాదాపు 38 ఎకరాల విస్తీర్ణంలో శ్రీరాధా గ్రానైట్స్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వొద్దని చిగురుమామిడి గ్రామంలో పొన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం సంత కాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా పొన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ.... గ్రానైట్ కు అనుమతులు ఇవ్వడం వలన చిగురుమామిడి మండలంలోని రోడ్లు ధ్వంసం అవ్వడంతో పాటుగా, చుట్టూ పక్కల ఉన్న రైతులు తీవ్రంగా నష్టపోతా రని, ప్రజలు వ్యాధి బారినపడుతారని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీ స్త్రీలకు గర్భ నిల్వకుండా ఉటుందని, 30 సంవత్సరాల యువకులు, 60 సంవత్సరాలాగా కనబడు తారని, వన్యప్రాణులు చనిపోతాయని అదేవిధంగా కోతులు, గుడ్డేలుగు లాంటి జంతువులు గ్రామంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తాయని పేర్కొన్నారు. పల్లెటూర్లకు చెట్లు - చెమలు, గుట్టలే అందమని, ఇలాంటి గుట్టలు ధ్వంసం అయితే ప్రకృతి నుండి పొందే వనరులు సామాన్య ప్రజలు కోల్పోతరని, ఇలాంటి నష్టాలను స్పష్టంగా పొన్నం శ్రీనివాస్ చిగురుమామిడి గ్రామ ప్రజలకు వివరిస్తూ, గ్రామ ప్రజల నుండి సంతకాలు సేకరించారు.

చిగురుమామిడి-పీచుపల్లె గ్రామ ప్రజలను కలుపుకొని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తామని పొన్నం శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మాజీ సర్పంచ్ బెజ్జంకి ఎల్లయ్య, మకుటం సంపత్, ఐరెడ్డి భగవాన్ రెడ్డి, కయ్యం వీరయ్య, అనుమండ్ల కనుకరెడ్డి, దేవునూరి రాజుకుమార్,



దాసరి హరికృష్ణ, కాశవేని రమేష్, దొంత కర్ణకర్, బొల్లి రమేష్, మల్లం శ్రీనివాస్, నడిగొట్టు కిరణ్, గట్టు శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నడం జరిగింది.




# నేత్ర సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

### గాంధీ ఆసుపత్రిలో గ్లకోమా వారోత్సవాలు

**సికింద్రాబాద్ మార్చి 12 (ప్రజామంటలు):** గ్లకోమా వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి, తగిన వైద్య చికిత్స చేయించుకోవాలని, లేని పక్షంలో కనుచూపు పూర్తిగా పోయే ప్రమాదం ఉందని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ. రాజారావు పేర్కొన్నారు. గ్లకోమా అవగాహన వారోత్సవాలను గాంధీ ఆసుపత్రిలో శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా గాంధీ ఆవరణలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. నేత్రాల రక్షణ, వైద్య చికిత్స తదితర వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. గాంధీ నేత్ర విభాగంలో అన్నిరకాల కాటకాక్ట్ ఆపరేషన్లను ప్రస్తుతం పున:ప్రారంభించామని, ప్రజలు ఈ సేవలను ఉచితంగా పొందవచ్చని నేత్ర విభాగ హెచ్వోడీ డా. రవిశేఖర్ రావు తెలిపారు. కార్యక్రమంలో నెఫ్రాలజీ హెచ్.వో.డీ. డా.మంజూష, ఆర్.ఎమ్.వో. -1 డా. జయకృష్ణ, నోడల్ అధికారి డా. ప్రభాకర్ రెడ్డి, డా.కేశవరావు, డా. ప్రకాశ్, జూనియర్ వైద్యులు, రెసిడెంట్ డాక్టర్లు, అసిస్టెంట్ ట్రెయినీలు పాల్గొన్నారు.

## గాగిరెడ్డిపల్లిలో యాలాల మల్లికార్జున స్వామి జాతర

**చిగురుమామిడి మార్చి 12 (ప్రజామంటలు):** కోరిన కోరికలు తీర్చే కోరమీసాల స్వామి శ్రీ యాలాల మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు 13.03.2022 (ఆదివారం) రోజున సాయంత్రం 7.00గంటలకు గుడి చుట్టు బండ్లు తీయుట, 14.03.2022 (సోమవారం) రోజున పట్నం వేయుట, దేవుడికి బోనాల సమర్పణ మరియు దైవ దర్శనం. చిగురుమామిడి మండలంతో పాటు చుట్టుపక్కల జిల్లాల






వారిగా మల్లన్న జాతర కు మొక్కలు సమర్పించడానికి వస్తూ ఉంటారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుడి కృపకు పాత్రులు కాగలరని మనవి. ప్రతి ఒక్కరు మాస్క్ ధరించి రాగలరు. యాదవ సంఘం కమిటీ అధ్యక్షుడు దొంతరవేని వెంకన్న తెలిపారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : ఎస్సై నవీన్ కుమార్

**వేలేరు మార్చి 12 (ప్రజామంటలు):** వేలేరు మండలములోని జడ్పీ హై స్కూల్ మల్లికుదుర్ల పాఠశాలలో హెచ్ఎం దుర్గాభవాని ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులతో ఎస్సై నవీన్ కుమార్ ఇంటరాక్ట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆన్లైన్ క్లాసుల దృష్ట్యా విద్యార్థులు సెల్ ఫోన్ వాడకాన్ని నేర్చుకున్నారని అన్నారు. సెల్ ఫోన్లను



విజ్ఞానార్జనకు మాత్రమే వాడాలని, పబ్జి లాంటి ఆటలు ఆడరాదని, చెడు అలవాట్లు గంజాయి, గుట్కా, ధూమపానానికి అలవాటు పడొద్దని సూచించారు. క్రమశిక్షణతో చదివి అభివృద్ధి సాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### గంజాయ్, మత్తుపదార్థాల నుంచి

# పిల్లలను దూరంగా ఉంచండి

**- ఏఎస్ఐ రాములు**

**ఇబ్రహీంపట్నం మార్చి 12 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని గ్రామాలలో గంజాయ్ మత్తు పదార్థాలు సరఫరా జరుగుతుంధని, వాటినుండి మీ పిల్లలను జాగ్రత్తగా ఉంచుకోవాలి. పిల్లల పరివర్తనను ఎప్పుడు గ్రహించుకుంటు



ఉండాలని, మీ గ్రామంలో గంజాయ్ కి అలవాటు పడిన వారు ఎవరైనా ఉంటే వారి యొక్క వివరములు మాకు తెలుపాలి, మీ గ్రామాలను గంజాయి వంటి మత్తు పానీయాలకు దూరంగా ఉండే విధంగా జాగ్రత్త పడాలని వర్షకొండ గ్రామంలో పెట్రోలింగ్ చేస్తూ గ్రామ పెద్దలతో చర్చించడం జరిగింది, అని ఏఎస్ఐ రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మండల అధ్యక్షుడు పొన్న కంటి చిన్న వెంకటి, కోమటి కొండాపూర్ సర్పంచ్ కొపిల్ల శ్రీనివాస్, గంగపుత్ర వైస్ ప్రెసిడెంట్ మంగిలి పెల్లి చిన్నయ్య, రామగిరి రాజయ్య, బాయి లింగారెడ్డి, ఎర్రబోయిన చిన్న గంగారాం, రమేష్, ఆరెపెల్లి సాయన్న, శంకర్ గౌడ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సిస్టో బాల్ పోటీలో జ్యోతి విద్యార్థి ప్రతిభ

**జగిత్యాల మార్చి 12 (ప్రజామంటలు):** ఈ నెల 4, 5, 6 తేదీలలో పంజాబ్ లోని లేహర్గాగ లో నిర్వహించిన సిస్టో బాల్ పోటీలో స్థానిక జ్యోతి ఐఐటీ అకాడెమీ కి




చెందిన 10 వ తరగతి విద్యార్థిని ఆరే సృజన అత్యంత ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాన్ని పొందింది. ఈ పోటీలో తెలంగాణ రాష్ట్రం నుండి 12 మంది జాతీయ స్థాయిలో పాల్గొనగా అందులో జ్యోతి హై స్కూల్ విద్యార్థిని ఉండడం జగిత్యాల జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని మరియు జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం 4 వ స్థానంలో నిలిచిందని పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరన్ రావు అన్నారు. ఈ సందర్భంగా సృజనను పాఠశాల ఆవరణలో అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు, మౌనిక రావు మరియు అజిత పాల్గొన్నారు.

దక్షిణ భారత నాయకులు

# జాతీయ నాయకులు కాలేరా ?

దేశమంతా ఇప్పుడు కేజ్రీవాల వైపే చూస్తుందనే ప్రచారం జాతీయ మీడియా చేస్తుంది. వేరికి దక్షిణ భారత నాయకులు కనబడరా? తమిళనాడులో సగం లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా ఉన్న డిల్లీ, పంజాబ్ లలో గెలిచిన ఆం ఆద్మీ పార్టీ అధినేతనే రేపటి ప్రధాని అని, మోడీకి ప్రత్యామ్నాయం అని ప్రచారం చేస్తే, గత 60 సంవత్సరాలుగా తమిళనాడులో, 20 సంవత్సరాలుగా తెలంగాణలో ఉన్న నాయకులు లేదా ఇతర ప్రాంతీయ నాయాకులు జాతీయ స్థాయిలోని వారికి ఎందుకు కనబడడం ల్దో అర్థం కావడం లేదు. ఇదంతా ఉత్తర భారతీయుల అజమాయిషీ, ఆధిపత్యంలో భామేనేమో. ఇక కేజ్రీవాల గురించి చూద్దాం.

భారత రాజకీయాలలో ఆప్ దూసుకుని రావడంతో పాటు ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గంగా కనిపిస్తోంది. ఆప్ పదేళ్ల కాలంలో ఢిల్లీలో మంచి పాలనను చూపింది. అలాగే ఇప్పుడు పంజాబ్‌లోనూ పాగా వేయడంతో భవిష్యత్‌లో బిజెపికి ప్రత్యామ్నాయం అనే సంకేతాలు ఇస్తోంది. ఈ విజయంతో ఆ పార్టీకి జాతీయ హోదా కూడా దక్కుతుంది. దేశంలో భవిష్యత్ రాజకీయాలు బీజేపీ వర్సెస్ ఆప్‌గా మారతాయని చెప్పడానికి పంజాబ్ ఫలితం ఒక సంకేతం. ఈ క్రమంలో ఎవరు ఎక్కడ ఎలా గెలిచా రన్నది కాకుండా ఎంత సమర్థ పాలనను, అవినీతి రహితంగా అందించారన్నదే ముఖ్యం. పంజాబ్‌లో ఇప్పుడు డ్రగ్స్ నిర్మూలన ఆప్ తక్షణ కర్తవ్యం కావాలి.. యువతకు ఉద్యోగ ఉపాధి చూపాల్సి ఉంది. వనరు ల పరంగా పంజాబ్ బాగా ముందంజలో ఉంది. వీటిని ఉపయోగించుకుని ఆప్ ఓ మాడల్ పాలనకు శ్రీకారం చుట్టాలి. వ్యవసాయ రంగంలో బాగా పురోగమించిన పంజాబ్‌లో ఉపాధికి ఉన్న అవకాశాలను విరివిగా ఉపయోగించుకుకోవాలి. ఇకపోతే ఢిల్లీలో పాలనకు పంజాబ్‌లో పాలనకు తేడా ఉంది. ఉగ్రవా దాన్ని, డ్రగ్స్‌ను నిర్మూలించి, నిరుద్యోగులకు మంచి ఉపాధి అవకాశాలను కల్పించే దశగా ప్రణాళికా బద్ధంగా కేజ్రీవాల్ అడుగులు వేయాలి. అది దేశానికి ఓ మార్గదర్శిగా నిలిచేలా చూపాలి. ఆ మోడల్ ద్వారా దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయాలకు ఆప్ వేదిక కాగలుగుతుంది. పది సంవత్సరాల తరవాత ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలలో అరవింద్ కేజ్రీవాల్, ఆయన నాయకత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కీలకంగా ఎదగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రాంతీయ పార్టీల్లో ఇప్పుడున్న నేతలకన్నా కేజ్రీవాల్‌కే ఎక్కువ ఆదరణ ఉందని తాజా ఎన్నికల ఫలితాలను బట్టి తేలింది. అవినీతి నిర్మూలనను తమ ప్రధాన ఎజెండాగా రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్ తన లక్ష్యం మేరకు పనిచేసే సంకల్పం కోసం గట్టిగా పనిచేయాలి. ఆయన ఇదే సూత్రాల మేరకు పంజాబ్‌లో అధికార వ్యవస్థను సవాల్ చేశారు. ముఠాల కుమ్ములాటలతో పాలనపై దృష్టి పెట్టని కాంగ్రెస్‌ను ఎన్నికలలో మట్టికరిపించారు. అకాలీదళ్ నుంచి ఎదురయిన పోటీని కూడా ఆయన విజయవంతంగా అధిగమించారు. అలాగే బిజెపిని కూడా దరిదాపుల్లో లేకుండా చేసుకున్నారు. ఇది ఓ రకంగా అక్కడి ప్రజలు కోరుకున్న మార్పు. వారి నమ్మకాలను నిలబెడుతూ జాతీయ రాజకీయాలకు ఓ మోడల్‌గా నిలపాల్సిన బాధ్యతను గుర్తించాలి. భవిష్యత్తుపై ప్రతి ఒక్కరిలో పరిపూర్ణ విశ్వాసాన్ని పాదు కొల్పడంతో పాటు ప్రజలు కోరుకుంటున్న మార్పులకు అనుగుణంగగా ప్రత్యామ్నాయ రాజకీయాలకు మార్గం చూపాలి. రాజకీయాల్లో మోదీ వలె కేజ్రీవాల్ కూడా ఒక ప్రత్యామ్నాయ వ్యక్తిగా ఎదగాలి. ఎంత సేపు అవినీతికి పెద్దపేటీ వేయడం, కార్పోరేట్ రంగాలకు మేలు చేయడం, ఉన్న ప్రభుత్వ రంగసంస్థలను అమ్మడం, జిఎస్టీతో ధరల భారాన్ని మోపడం వంటి చర్యలకు కేజ్రీవాల్ సవాల్‌గా నిలవాలి. 80శాతం



ప్రజలు కోరుకుంటున్న విధంగా కూడు,గూడు, గుడ్డలకు ప్రాధాన్యం ఇవ్వాలి. దేశంలోని వనరులను ఉపయోగించుకుని ప్రజలకు మేలు చేయడం అన్న మోడల్‌పై దృష్టి సారించాలి. దేశ రాజకీయాలలో గత పదేళ్లలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. రానున్న సార్వత్రక ఎన్నికలలో ప్రధాన పోటీ నరేంద్ర మోదీ, అరవింద్ కేజ్రీవాల్ మధ్యే ఉండవచ్చునేమో అన్న అంచనాలకు అనుగుణంగా కేజ్రీవాల్ ప్రజల్లో నమ్మకం కలిగించాలి. నరేంద్ర మోదీ, అమిత్ షాల నేతృత్వంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాత ప్రజలకు అనేక ఆశలు కల్పించారు. కొన్ని చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారు. అందులో అనుమానం లేదు. అయితే వారి రాజకీయ పురోగమనంలో వ్యవహరిస్తున్న తీరు తెన్నులను గమనిస్తే హుందా రాజకీయాలు సాగడం లేదు. ప్రజలను వదిలి రాజకీయాలు నెరపుతున్నారు. ధరలు స్వారీ చేస్తున్నాయి. నిరుద్యోగం ప్రబలింది. పెట్రో,గ్యాస్ ధరలు సామాన్యలుకు అందుబాటులో లేవు. దేశంలో ఉన్న వనరులను ఉపయో గించే సత్తా కానరావడం లేదు. వాజపేయి,ఆడ్వాణీ హయాంలో అనుసరించిన పెద్దమనిషి తరహా రాజకీయ వ్యవహార శైలి కానరావడం లేదు. ప్రత్యర్థుల అడ్డును తొలగించుకోవడమే నేటి బీజేపీ నేతల వ్యూహాలుగా మారింది. ఈ క్రమంలో భారతదేశ ఎన్నికల రాజకీయ నియమాలను బీజేపీ తనవైపు తిప్పుకుంది. సామాజిక పునర్నిర్మాణానికి కొత్త రూపమిచ్చింది. హిందూత్వ పతాకను ముందుకు తీసుకువెళు తూనే తన సామాజిక ప్రాతిపదికలను విశాలం చేసుకుంది. హిందుత్వ విషయంలో వస్తున్న విమర్శలకు గట్టిగానే జవాబు చెప్పారు. ఈ క్రమంలో 370 ఆర్టికల్ తొలగించడం,అయోధ్య, ట్రిపులత్ తలాఖ్ వంటి విషయాల్లో గట్టి నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి పౌరస్మృతి కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే నోట్ల రద్దు, జిఎస్టీ వంటి నిర్ణయాలు సామాన్యులకు శరాఘాతంగా మారాయి. నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. యూపీ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్‌నే తీసుకుంటే .. శాంతిభద్రతల పరిరక్షణ యంత్రాంగాన్ని పటిష్ఠం చేశారు. నేరాలను అదుపు చేశారు. గూండారాజ్యాన్ని అణచివేశారు. గత ఐదేళ్లలో శాంతి నెలకొంది. శాంతియుత పరిస్థితులను సృష్టించడంలో భారతీయ జనతా పార్టీ సఫలమయింది. మళ్లీ అధికారాన్ని స్వాధీనం చేసుకుంది. ఇవన్నీ గమనించి కేజ్రీవాల్ ప్రజలకు ఏ మేరకు కృషి చేయవచ్చో కఠిన పరిశ్రమ చేయాలి. దేశంలో నీటి వనరులు ఉన్నా సరిగా ఉపయోగం కావడం లేదు. పర్యావరణం దెబ్బ తింటోంది. నేటికీ విద్యుత్, రవాణా లేని గ్రామాలు అనేకం. ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతున్నా విచ్చల విడి విలాసాలకు ప్రజాధనం ఖర్చవుతోంది. అధికారులు, నాయకులు ప్రజల డబ్బును ఊడ్చేస్తున్నారు. వీటిని అరికట్టగలిగితే..అనుత్పాదక రంగాలకు డబ్బులను ఆపితే భారత్ ఆర్థికంగా నిలదొక్కుగోలదు. డాలర్ మారకం రేటు అదేపనిగా పెరగకుండా చూసుకోవాలి. రూపాయి బలపడాలి. ఇవన్నీ కూడా బ్రహ్మాండమైన విద్యలేమీ కావు. కొద్దిగా చిత్తశుద్ధితో సంకల్పంతో పనిచేస్తే సాధ్యం కానిదేమీ లేదు. ఇవన్నీ చేస్తాడన్న నమ్మకం కలిగించలగలిగితే మోడీకి కేజ్రీవాల్ ప్రత్యామ్నాయం కాగలరు. అందుకు పంజాబ్ ద్వారా కేజ్రీ తన సమర్థతను నిరూపించుకోవాలి. అందువల్ల వనరులను ఉపయోగించుకుంటూ,ఉపాధి కల్పిస్తూ, శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తూ డ్రగ్స్‌ను అరికట్టగలిగేలా కఠిన చర్యలకు ఉపక్రమిస్తే కేజ్రీవాల్ విజయం సాధిస్తారు. ఉచిత పథకాలే పాలన అనుకుంటే కేజ్రీవాల్ కూడా చరిత్రలో కలసి పోతారు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# గురు శిష్యులు

ఒక గురువుగారు తన శిష్యులతో కలసి పొరుగూరుకు బయలుదేరాడు. వారి వెంబడి ఇద్దరు గ్రామస్తులు కూడా ఉన్నారు .వారిలో ఒకడి పేరు నాగన్న .మరొకరి పేరు రామన్న. నాగన్నకు పాములను ఒడుపుగా పట్టడం తెలుసు. ఆ గ్రామానికి దూరంగా దారిలో వారికి ఒక చిన్న పాము కనిపించింది. వెంటనే గురువు గారు నాగన్నతో " నాగన్నా!ఆ పామును పట్టుకొని బంధించి దూరంగా అడవిలో వదిలి పెట్టి రా! అంతవరకు మేము నీ కోసం వేచి ఉంటాము లే !"అని అన్నాడు. నాగన్న ఆ పామును ఒడుపుగా పట్టుకుని బుట్టలో బంధించి అడవిలో దూరంగా వదలిపెట్టి వచ్చాడు.

ఆ తర్వాత వారు ఒక గ్రామాన్ని చేరారు. అక్కడ కొంతమంది పిల్లలు రకరకాల ఆటలను ఆడుకుంటున్నారు. అక్కడ వారికి దగ్గరగా మరొక పెద్ద పాము కనిపించింది. వెంటనే శిష్యులు నాగన్నతో ఈ పామును కూడా పట్టుకొని దూరంగా వదలిపెట్టి రమ్మన్నారు. అప్పుడు నాగన్న గురువు గారితో "గురువుగారూ! ఈ పాముని కూడా పట్టి బంధించి దూరంగా వదిలిపెట్టి రానా!" అని అడిగాడు . వెంటనే



గురువుగారు అతనిని వారించాడు. గురువు గారి ప్రవర్తనకు నాగన్నతో పాటు శిష్యులు కూడా చాలా ఆశ్చర్యపోయారు.

తర్వాత వారు గురువు గారిని "గురువు గారూ! మాకు మీ తత్వం బోధపడలేదు. అక్కడ చిన్న పామును నాగన్న తో పట్టి బంధించి అడవిలో వదిలి పెట్టి రమ్మన్నారు. కానీ ఇక్కడ పెద్ద పామును పట్టవద్దన్నారు. అక్కడ జనసంచారమే లేదు. అందువల్ల పాము ఎవ్వరినీ కరవడానికి వీలే లేదు. పైగా అది చిన్న పాము. ఇదేమో పెద్ద పాము. పైగా ఇక్కడ పిల్లలు ఆడుకుంటున్నారు. ఇదేమి విడ్డూరం! ఈ పిల్లలను ఆ పాము కాటు వేస్తే ఎలా? వీరికి ప్రమాదం కాదా!" అని ప్రశ్నించారు. అప్పుడు గురువుగారు "ఒరేయ్ !అక్కడ ఉన్నది చిన్నదైనా విషపు పాము. పైగా దారిలో రైతన్నలు, కూలీలు నెత్తి పైన గడ్డిమోపు పెట్టుకొని రాకపోకలు సాగిస్తారు. వారు క్రిందకు చూడరు. అందువల్ల వారిని ఆ పాము పొరపాటున కాటు వేయవచ్చు. అందుకే దాన్ని బంధించి దూరంగా అడవిలో వదిలి పెట్టి రమ్మన్నాను. ఇక్కడ పాము పెద్దగా ఉన్నప్పటికీ ఇది విషం లేనిది. అందువల్ల ఏమీ కాదు. ఇది ఎలుకలను తిని, మనకు మేలు చేస్తుంది. అందుకే దానిని పట్టి బంధించే అవసరం లేదని చెప్పాను " అని అన్నాడు. ఆ మాటలకు శిష్యులు తాము అంత లోతుగా ఆలోచించనందుకు సిగ్గుపడ్డారు.

ఆ తర్వాత కొన్ని రోజులకు గురువుగారి ఆశ్రమం వద్దకు ఒక బిచ్చగాడు అడుక్కోవడానికి వచ్చాడు. గురువుగారు వాడిని చీవాట్లు పెట్టి ఖాళీ చేతులతో పంపించాడు. ఆ తర్వాత ఒక ధనవంతుడు గురువుగారి వద్దకు వచ్చి ఏదైనా సహాయం చేయమని అడిగాడు .అప్పుడు గురువు గారు లేచి వెంటనే ఆ ధనవంతునికి చాలా డబ్బులు ఇచ్చాడు. ఆ ధనవంతుడు సంతోషించి అవి తీసుకొని వెళ్ళిపోయాడు. అప్పుడు కూడా శిష్యులు చాలా ఆశ్చర్య పోయి ఉండబట్టలేక "గురువుగారూ! మీ వద్దకు ఒక బిచ్చగాడు వస్తే వాడిని కసరి కొట్టారు. ధనవంతుడు వస్తే అతనికి డబ్బులు ఇచ్చారు. ఇది ఏమిటి? మాకు అర్థం కాలేదు" అని అన్నారు.

వారి మాటలకు గురువుగారు నవ్వి "ఒరేయ్! మీరు మీ సందేహాలు తీర్చుకుంటుంటే నాకు చాలా ఆనందంగా ఉందిరా! ఆ వచ్చిన బిచ్చగాడు నిజమైన బిచ్చగాడు కానేకాదు . వాడు పెద్ద మోసగాడు అని నా అనుమానం. పైగా వాడికి అవయవాలన్నీ సక్రమంగా ఉన్నాయి. వాడు కాయకష్టం చేసుకుని బతకకుండా సోమరితనంతో అందర్నీ బిచ్చగాడినని అబద్ధం చెప్పి మోసం చేస్తున్నాడని నా అనుమానం. అందుకే వాడిని కసరికొట్టాను.తర్వాత వచ్చిన ధనవంతుడు అని మీరు అనుకున్న వ్యక్తి ఒకప్పుడు ధనవంతుడే. కానీ అతడు తన ఆస్తినంతా మంచి పనులకు దానం చేసి పేదవాడు అయ్యాడు. అతని వ్రేళ్లకున్న ఉంగరాలను చూసి మీరు అతడు ప్రస్తుతం కూడా ధనవంతుడే అని భ్రమ పడ్డారు. ఆ ఉంగరాలు బంగారపు ఉంగరాలు కానేకావు. అతడు తన పాత అలవాటు ప్రకారం మోజుతో కొని పెట్టుకున్న నకిలీ ఉంగరాలవి. అతడు బాటసారుల విరామం కొరకు ఒక సత్రం కట్టిస్తున్నాడు. అది పదిమందికి ఉపయోగమని భావించి అందరూ అతనికి కొంత డబ్బును విరాళంగా ఇస్తున్నారు. అందుకే ఆ మంచి పనికి నేను కూడా కొంత డబ్బును విరాళంగా ఇచ్చాను. ఇప్పుడు నేను అలా ఎందుకు చేశానో మీకు అర్థం అయిందని అనుకుంటున్నాను " అని అన్నాడు.

శిష్యులు "గురువర్యా! మీ లోపలి భావాన్ని అర్థం చేసుకోకుండా తొందరపడి మిమ్మల్ని అపార్థం చేసుకున్నాము. మమ్మల్ని క్షమించండి "అని శిష్యులు ఆయన పాదాలపై పడ్డారు." అవునురా! పెద్దలు, అనుభవజ్ఞులు ఏది చేసినా అది మన మంచికే చేస్తారని మీరు గ్రహించండి .ఎవర్నీ తొందరపడి అపార్థం చేసుకోకండి "అని అన్నాడు.

శిష్యులు 'సరే ' అన్నంతలో ఒక శిష్యుడు పరిగెత్తుకుంటూ వచ్చి" గురువర్యా! మీరన్నది నిజం. ఆ బిచ్చగాడు ఎవరో కాదు . పొరుగు రాజ్య గూఢచారని తెలిసింది. కొంతమంది భటులు అతడిని బంధించి తీసుకొని వెళుతున్నారు. అతడు మన ఆశ్రమంలో ఏమేమి యుద్ధ విద్యలు బోధిస్తున్నారో తెలుసుకోవాలని ఇక్కడకు వచ్చాడట. ఇప్పుడే అందరూ మాట్లాడుకుంటుంటే విన్నాను" అని అన్నాడు. ఆ మాటలు విని గురువు గారు " నేను వీడు మోసగాడని అప్పుడే అనుకున్నాను. నా ఊహ నిజమైంది" అని అన్నాడు. గురువుగారి గొప్ప పరిశీలనకు శిష్యులు ఎంతో సంతోషించారు.

సంగనభట్ల చిన్న రామ కిష్టయ్య ,
ధర్మపురి, 9908554535.

# కాలం భగవంతుని స్వరూపం ( ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,మార్చి12(:కాలం భగవంతుని స్వరూపం. ఈ సష్టిలో అత్యంత బలమైనది కాలమే. కాలానికి సమస్త జీవరాశీ వశపడవలసిందే. కాలానికి లొంగకుండా బతకగలిగినది ఈ సష్టిలో ఏదీ లేదు. అందుకే శ్రీ రామాయణంలో కాలం గురించి చెబుతూ...'కాలోహి దురతి క్రమః' అంటారు మహర్షి. అంటే ..కాలాన్ని దాటడం, తనకు వశం చేసుకోవడం, దాన్ని కదలకుండా చేయగలగడం...లోకంలోఎవరికీ సాధ్య పడదు?అని. సాధారణ సిద్ధాంతంలో అందరూ కాలానికి వశపడవలసిందే.కాలంలో పుడతారు, కాలంలో పెరుగుతారు, కాలంలోనే శరీరాన్ని విడిచి పెడతారు. అందరూ కాలానికి వశపడి ఉంటారు. కానీ ఎవడు భగవంతుడిచ్చిన జీవితం అనబడే ఈ శరీరంతో ఉండగలిగిన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటాడో వాడు తన శరీరాన్ని విడిచి పెట్టేసిన తరువాత కూడా కీర్తి శరీరుడిగా నిలబడిపోతాడు. ఆయనకి కీర్తే శరీరం అవుతుంది. ఆయన కాలంతో సంబంధం లేకుండా యుగాలు దాటిపోయినా కూడా కొన్ని కోట్ల మందికి ప్రేరణగా అలా నిలబడిపోతాడు. అందుకే మనుష్యుని జీవితంలో అన్నిటికన్నా అత్యంత ప్రధానమైనదిగా చెప్పబడేది ? కాలం విలువను గుర్తించడం. ఆ కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం. ఎవడు కాలం విలువని గుర్తించలేడో ఎవడు కాలాన్ని సద్వినియోగం చేసుకోలేదో వాడు కాలగర్భంలో కలిసిపోతాడు. ఆ జీవితం ఏ విధంగా కూడా ఉపయోగకరం కాదు. తనను తాను ఉద్ధరించుకోవడానికిగానీ, మరొకరిని ఉద్ధరించడానికిగానీ పనికిరాదు.

# ధర్మపురి క్షేత్రం... వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధం

## మార్చి 14 నుండి 26వరకు బ్రహ్మోత్సవాలు

కోరిన కోర్కెలు తీర్చే ధర్మపురి లక్ష్మీ సమేత నారసింహ (యోగ, ఉగ్ర), శ్రీ వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు మార్చి 14 వ తేదీ నుండి 26వ తేదీ వరకు సాంప్రదాయ రీతిలో జరుగనున్నాయి. సర్వ దేవతా మూర్తులను కలిగి 'ధర్మపురిని దర్శిస్తే యమపురి ఉండదు' అని విఖ్యాతి నందిన ప్రాచీన చరిత్ర, పౌరాణిక ప్రాధాన్యత కలిగిన ధర్మపురి క్షేత్రంలో ఏటా ఫాల్గుణ శుక్ల ఏకాదశి నుండి 13రోజులు వరుసగా స్థానిక దైవాల వార్షిక ఉత్సవాలు సాంప్రదాయ రీతిలో నిర్వహించడం అనాదిగా ఆచరణలో ఉంది.

"భూషణ వికాస శ్రీ ధర్మపుర నివాస, దుష్ట సంహార నరసింహ దురితదూర" అనే మకుటంతో భక్తాగ్రేసరుడు శేషప్ప (కాకుస్తం శేషా చలదాసు) రచించిన నరసింహ శతకంలోని పద్యాల మాధుర్యాన్ని ఆస్వాదించని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. భారతీయ ప్రాచీన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు పట్టు కొమ్మగా, హైందవ సనాతన సంప్రదాయాలకు కేంద్ర బిందువుగా, పవిత్ర గోదావరి నదీ తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్నది... సుప్రసిద్ధ ప్రాచీన ధర్మపురి పుణ్యతీర్థం. అవిభక్త కరీంనగర్ జిల్లా కేంద్రానికి క 71 కిలోమీటర్ల ఉత్తరాన, ప్రస్తుత జగిత్యాల జిల్లా కేంద్రానికి 27 కిలోమీటర్ల ఈశాన్యన, తెలంగాణలోని సుప్రసిద్ధ పుణ్యక్షే త్రంగా, దక్షిణ కాశీగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా, పౌరాణిక, ఐతిహాసిక, చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్నది క్షేత్ర రాజం. ప్రధానంగా శివకేశవుల నిలయమై, అపురూపమైన బ్రహ్మ, యమ ధర్మరాజు దైవాలతో త్రైమూర్త్య క్షేత్రంగా, శ్రీలక్ష్మీనర సింహ, రామలింగేశ్వర ఆలయాలు, మసీదు అనాదిగా పక్కపక్కనే కలిగి, పలు క్రైస్తవ ప్రార్థనా మందిరాలతో...



వైష్ణవ, శైవ ముస్లిం, క్రైస్తవ మత సామరస్యానికి ప్రతీకగా నిలచి ఉన్నదీ గోదావరీ తీరస్త పుణ్యతీర్థం. బ్రహ్మాండ, స్కంధ పురాణాలలో, మడికి సింగన పద్మ పురాణంలో, చెరికొండ ధర్మన్న చిత్ర భారతంలో, కొరవి గోపరాజు సింహాసన ద్వాత్రింశికలో, ఏకామ్రనాథుని ప్రతాపరుద్ర చరిత్రలో, నృసింహదాసు మైరావణ చరిత్రలో, పోతనా మాత్యుని నారాయణ శతకంలో, పింగళి సూరనా ర్యుని కళాపూర్ణోదయంలో, శేషాచలదాసు... నరహరి, నృసింహ, నృకేసరి శతకాలలో, కాకతీయా నంతర శాసనాలలో, మధ్యయుగ దాన పత్రాలలో ధర్మపురి క్షేత్ర ప్రాశస్త్యం ప్రశంసించ బడింది.

పూర్వం ధర్మవర్మ మహారాజు ధర్మదేవత భక్తుడై, ప్రజలను ధర్మ కార్యోన్ముఖులను చేయడానికి చేసిన తపస్సు ఫలితంగా "ధర్మపురి" నామాంకితయై, నృసిం హుడు భక్తుల కోర్కెల తీర్చేందుకై ఇచ్చట వెలసి యున్నాడని, పురాణాలు స్పష్ట పరుస్తు న్నాయి. గౌతమ మహర్షి, తన బ్రహ్మహత్య పాతకాన్ని పోగొట్టు కునేందుకు పరమశివుని గూర్చి తపస్సు చేసి, ఆయన జటాజూటం నందు గల "గంగా దేవి"ని ధర్మపురికి రప్పించినందున "గౌతమి" "గోదావరి" అని నదీ పేర్లు వచ్చినట్లు స్థల పురాణం విశదపరుస్తున్నది. శ్రీరామచంద్ర స్థాపిత రామేశ్వరాలయం, అక్కపెల్లి రాజేశ్వరాలయం, శ్రీరామాలయం, దత్తాత్రేయ, గౌతమేశ్వర, శ్రీసాయి శివ బాలాజీ, అయ్యప్ప, ప్రసన్నాంజనేయ, భక్తాంజనేయ, యమ ధర్మరాజు, సంతోషిమాత, సత్యవతీ, మహాలక్ష్మి మందిరాలు ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. రామాయణ, భారత, భాగవతాది పురాణ ఘట్టాలు చెక్కబడిన నృసింహాల యపు కాకతీయుల శిల్పకళకు అద్దం పట్టే కళ్యాణ మంటపం, శివాలయం లోని గణేష చండిక, సప్తమాతృకలు, నల్లశనపు రాతిపై సమంశ పద్ధతిలో చెక్కబడిన శ్రీరామలక్ష్మణ, సీతాదేవిల విగ్రహాలు మిగుల మనోజ్ఞమై ఉన్నాయి. ధర్మపురి క్షేత్రం మొదట జైన, బౌద్ధ యుగము లందు ఆర్ష విద్య ప్రచార కేంద్రమై, విధర్భ రాజ్య పోషణలో మున్యాశ్రమంగా ఉండేది. తర్వాత శాతవాహన, బాదామి చాళుక్య, రాష్ట్రకూట, కళ్యాణి చాళుక్య, కాకతీయ, రేచర్ల వెలమల మరియ నిజాం రాజుల ఏలుబడిలో



అద్వితీయ వైభవాన్ని అనుభవించింది. ప్రతాప రుద్రుని కాలంలో ఢిల్లీని ఏలిన అల్లావుద్దీన్ ఖిల్జీ సేనాని మాలిక్ నాయబ్ కాపూర్ సైన్యం క్రీస్తు శకం 1309లో ఇందూరు (నిజామాబాద్) మీదుగా కాకతీయులపై దండెత్తిన సమయంలో ఇచ్చటి నరసింహ ఆలయం, రామేశ్వరాలయాలను ధ్వంసం చేసినట్లు చరిత్ర చెబుతున్నది. 14వ శతాబ్ది మూడవ పాదంలో నారాయణాశ్రమ స్వామి అనే సన్యాసి, నాటి రామగిరి పాలకుడైన ముప్ప భూపతి సేనాని కేశనమంత్రి సాయంతో నారాయణ పురమను మఠంను స్థాపించి, భాష్మణులకు గృహములను నిర్మింపజేసి, అన్న సత్రాన్ని నెలకొల్పారు. 1724-50 మధ్య ధర్మపురి వాసులు తిరిగి నృసింహాలయాన్ని నిర్మించారు.

### క్షేత్ర ప్రాశస్త్యం


అద్వితీయ మహిమాన్వియైన ధర్మపురి క్షేత్రమున యాత్రికుల సౌకర్యార్థం నివాస స్థానములను కట్టించు వారు భగవత్కటాక్షమున ఉత్తమ భవనముల పొందగలరని, ఇచ్చటి జీర్ణమందిర ములను ఉద్ధరించు వారు వైకుంఠమునందు ఉత్తమ సుఖములను అనుభవించ గలరని, శ్రీనృసింహుని పూజ కొరకు పూల చెట్లను పెంచు వారు నందనాది వనములతో సౌఖ్యములను అనుభవించగ లరని, శ్రీనృసింహు శాల్యన్నమును, దద్యన్నమును మరియు పులిహోరను నైవేద్యమిడు వారు అన్నదాతలై భగవత్కటాక్షమునకు పాత్రులగుదురని, నృసింహుని ప్రీతికై క్షేత్రమున బ్రహ్మణులకు భూదానం, గోదానం మరియు హిరణ్యాది దానముల నొసంగువారు ముందు జన్మమున సార్వభౌము లగుదురని, క్షేత్రమున దీనాదులకు, దంపతులకు, బ్రహ్మచారులకు పశు పక్ష్యాదులకు అన్నదాన మొనర్చినచో, నృసింహ కటాక్షమున వారి వారి పితృ దేవతలు మోక్షమును పొంద గలరని, శౌనకాది మహర్షులకు నైమిషారణ్యము నందు సూత పౌరాణికులు వివరించినట్లు స్కంధ పురాణాంతర్గత ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం విశద పరుస్తున్నది.

### నరసింహ అవతార ప్రత్యేకత

రామకృష్ణాది అవతారములవలె గాక , నిర్యాణం లేని శాశ్వత అవతారమైన శ్రీనరసింహుని జయంతి, హిందూ పండగలలో అత్యంత ఆధ్యా త్మిక ప్రాధాన్యత నొందింది. వైశాఖ శుద్ధ చతుర్దశి పుణ్య తిథియందు ఉద్భవించిన నారసింహుని పూజలతో, అకాల మృత్యుభయ ముండదని, దుష్ట గ్రహ బాధలు, పైశాచిక చేతబడుల ప్రయోగాలను తిప్పికొట్టే శక్తి నారసింహ మంత్రానికి గల దని భక్తుల, సాంప్రదాయాచరణాసక్తుల ప్రగాఢ విశ్వాసం. "ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతో ముఖం: నృసింహం భీషణం భద్రం మృత్యుమృత్యుం నమామ్యహం" అనే మంత్రంతో నరసింహ స్వామిని పూజిస్తే శత్రు జయం కలుగుతుంది. పగలు రాత్రి కాని సంధ్యా సమయాన, నరుడు జంతువు కాని రూపంతో, భూమ్యాకాశాలు కాని తొడలపై, సజీవము నిర్జీవ మూ కాని చేతిగోళ్ళతో, హిరణ్య కశిపుని చీల్చి భక్త జన రక్షకుడై, సుదర్శన, శంఖ, చక్ర, ఖడ్గ, ఆంకుశ, పాశు, పరశు, ముసల, కులిశ, పద్మాదులను కలిగి గదాధరుడై ప్రకాశించిన ఉగ్రనారసింహ అవతార తత్వం మిగతా అమారాలకు భిన్నం..

### 13 రోజుల బ్రహ్మోత్సవాలు

ఈ సంవత్సరం మార్చి 14 వతేదీ సోమవారం నుండి 26వ తేదీ శనివారం వరకు, ప్రధానంగా మార్చి 15 వ తేదీ గోధూళి సుముహూర్తంలో స్వామి వారల కల్యాణోత్సవం, 18, 19, 20 తేదీలలో వరుసగా... బ్రహ్మ పుష్కరిణీ (కోనేరు)లో సాయంత్రం శ్రీ యోగానంద నరసింహ, శ్రీ ఉగ్ర నరసింహ, శ్రీ వేంకటేశ్వర స్వామి వారల తెప్పోత్సవం, డోలోత్సవంబీ 23న సాయంత్రం రథోత్సవం, 24,25,26 తేదీలలో ముప్వురు స్వామి వారల ఏకాంతోత్సవాలు ఘనంగా, సంప్ర దాయ రీతిలో జరుగ నున్నాయి. నిత్య ఆరాధనలతో పాటు ప్రత్యేక, పూజాదికాలు నిర్వహించ నున్నారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాను సారం, జిల్లా కలెక్టర్ రవి గుగులోతు అధ్యక్షతన, దేవస్థానం ఏసీ, ఈఓ శ్రీనివాస్, ఆస్థాన పారోహితులు కందాల పురుషోత్త మాచార్య, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, వివిధ ఆలయాల అర్చకులు, సిబ్బంది కార్యక్రమాల ఏర్పాట్ల నిర్వహణలలో నిమగ్నమై ఉన్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## ఢిల్లీ గోకుల్‌పురిలో
# భారీ అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

గోకుల్‌పురిలోని ఘటనా స్థలానికి చేరుకుని కొన్ని గంటల్లో మంటలను ఆర్పివేశాయి.ఈ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలను



సీఎం కేజ్రీవాల్ పరామర్శించారు. గోకుల్‌పురి బస్తీలోని ఓ పూరి గుడిసెలో అర్ధరాత్రి దాటిన తర్వాత మంటలు అంటుకున్నాయి. క్రమంగా అవి ఆ ప్రాంతం మొత్తం వ్యాపించడంతో సుమారు 60 గుడిసెలు కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు సజీవ దహనమయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. 13 ఇంజిన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మంటలను ఆర్పివేయడానికి నాలుగు గంటల సమయం తీసుకున్నదని డీఎస్పీ దేవేశ్ కుమార్ మహ్లా చెప్పారు. ఘటనా స్థలంలో ఏడు మృతదేహాలు లభించాయని, వాటిని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించామన్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.అగ్నిప్రమాదం వెనుక కారణం ఇంకా తెలియాల్సి ఉంది. మంటల్లో చిక్కుకుని చనిపోయిన కుటుంబాలకు రూ.10 లక్షలు, చిన్నారుల ఫ్యామిలీలకు రూ.5లక్షల చొప్పున ప్రభుత్వం తరఫున పరిహారం ఇస్తామని చెప్పారు. గూడు కోల్పోయిన వారికి రూ.25,000 ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

## ఆపరేషన్ గంగాతో నేపాల్ చేరుకున్న పౌరులు

### ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపిన నేపాల్ ప్రధాని

న్యూఢిల్లీ,మార్చి12: భారత ప్రధాని నరేంద్ర మోడీకి నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా కృతజ్ఞతలు తెలిపారు. ఉక్రెయిన్ నుంచి నలుగురు నేపాలీ జాతీయుల్ని క్షేమంగా తమ దేశానికి చేర్చినందుకు గాను మోడీకి రునపడి ఉన్నామని చెప్పారు. నలుగురు నేపాలీ జాతీయులు ఉక్రెయిన్ నుంచి భారత్ మీదుగా నేపాల్ చేరుకున్నారు. ఆపరేషన్ గంగా ద్వారా నేపాలీ జాతీయులను స్వదేశానికి రప్పించడంలో సహాయం చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, భారత ప్రభుత్వానికి నేపాల్ ప్రధాని ధన్యవాదాలు తెలిపారు.. మరోవైపు ఇప్పటికే ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారతీయులందర్నీ స్వదేశానికి తరలించారు. ఆపరేషన్ గంగ పేరుతో కార్యక్రమాన్ని చేపట్టి స్పెషల్ ÷ట్లె ద్వారా అక్కడున్న మనవారిని భారత్‌కు రప్పించారు. అయితే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ గంగ' కార్యక్రమాన్ని సుప్రీం కోర్టు ప్రశంసించింది. ఉక్రెయిన్ లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గొప్ప చర్యలు చేపట్టిందని సంతృప్తిని వ్యక్తం చేసింది అత్యున్నత న్యాయస్థానం. భారతీయుల తరలింపు, సాయం కోసం హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయాలన్న పిటిషన్ పై చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం స్పందించింది. ఉక్రెయిన్ లో చిక్కుకున్న వారి కుటుంబ సభ్యులు బాధపై ఆందోళన వ్యక్తం చేసింది ఉన్నత న్యాయస్థానం.

### ఒడిషాలో ఎమ్మెల్యే కారు బీభత్సం

## 22మందికి తీవ్ర గాయాలు
## జనం తిరగబడి ఎమ్మెల్యేపై దాడి

భువనేశ్వర్,మార్చి12: బీజూ జనతాదళ్ పార్టీ నుంచి సస్పెండైన ఎమ్మెల్యే ప్రశాంత్ జగదేవ్ కారు బీభత్సం సృష్టించింది. ఆయన కారు జనాలపైకి దూసుకెళ్లడంతో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఏడుగురు పోలీసులు ఉన్నారు. ఆగ్రహంతో ఉన్న ప్రజలు.. ఎమ్మెల్యేపై తిరగబడి చితకబాదారు. ఎమ్మెల్యేకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఆయనకారును ధ్వంస చేశారు. ఒడిశాలోని చిలికా నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రశాంత్ జగదేవ్..



బనాపూర్‌కు చేరుకున్నారు. అక్కడ బ్లాక్ చైర్‌పర్సన్‌కు ఎన్నికలు జరుగుతుండటంతో జనాలు పెద్ద ఎత్తున గుమిగూడారు. అయితే ఎమ్మెల్యే కారు జనాలపైకి దూసుకెళ్లింది. 22 మందికి తీవ్ర గాయాలయ్యాయి. బనాపూర్ ఎస్ఐ ఆర్ ఆర్ సాహుతో పాటు మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఎలాంటి కారణం లేకుండానే జనాలపైకి ఎమ్మెల్యే కారు దూసుకురావడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేపై దాడి చేసి గాయపరిచారు. గాయపడ్డ వారంతా బీజేపీ కార్యకర్తలని తెలుస్తోంది. ఎమ్మెల్యేకు భువనేశ్వర్‌లోని తంగి హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు జగదేవ్‌ను గతేడాది బీజేడీ నుంచి సస్పెండ్ చేశారు.

### అసెంబ్లీలో కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య
# వాడీవేడి చర్చ

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పాలనలో ఎన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ తీసుకొచ్చారని ప్రశ్నించారు. తెలంగాణ వచ్చాక 975 రెసిడెన్షియల్ స్కూళ్లను తీసుకొచ్చామని తెలిపారు. విద్యారంగానికి అధిక ప్రాధాన్యతిస్తున్నామని కేటీఆర్ చెప్పారు. అలాగే మనవూరు మనబడికి నిధులు కేటాయించామని అన్నారు. చేస్తున్న మంచి పనులను కూడా ఒప్పుకోకపోతే ఎలా అన్నారు. గత పాలనతో పోలిస్తే తెలంగాణ వచ్చాక విద్యారంగానికి కేటాయింపులు పెంచామని అన్నారు.
అంతకుముందు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమానికి నిధులు కేటాయించాలని, అంతేకాకుండా స్వీపర్లకు జీతాలు పెంచి వారిని పర్మినెంట్ చేయాలంటూ వ్యాఖ్యానించారు. దీనిపై మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. భట్టి అంటే గౌరవం ఉందని.. కానీ ఆయన మాటలు విడ్డూరంగా ఉ న్నాయన్నారు. 60 ఏండ్లు రాజ్యం ఏలింది మీరు..మీ పార్టీనే కదా, భట్టి ధోరణి డొల్లగా ఉందన్నారు. మన ఊరు..మన బడి కి నిధులు ఇచ్చింది తెలియదా..? అని ఆయన వ్యాఖ్యానించారు. మీ హయాంలో కంటే 10 రెట్ల రెసిడెన్షియల్ స్కూల్ పెంచామని, భట్టి విమర్శ కోసం విమర్శలు చేస్తున్నారని, సీఎం నిన్న కాక మొన్ననే ఉ ద్యోగాల భర్తీ నోటిఫికేషన్ చెప్పారన్నారు. ప్రకటన రాగానే అయిపోతాదా..? కొంత టైం పట్టదా..? అని కేటీఆర్ తెలిపారు. దీనిపై వెంటనే భట్టి లేచి.. మన ఊరు.. మన బడికి ఇచ్చిన నిధులు ఈజీఎస్ నిధులే కదా..? ఒక దానికి కేటాయించిన నిధులు? ఇంకో దానికి బదిలీ చేశారని ఆరోపించారు. జిల్లా, మండల పరిషత్ లకే డబ్బులు లేకుంటే? వాటి నిధులు పక్క దారి పట్టించుకోవడం ఎందుకు..? అని ప్రశ్నించారు. నేను చెప్పేది ఒకటి..కేటీఆర్ చెప్తుంది ఇంకొకటని, సభను..ప్రజలను కేటీఆర్ తప్పుదోవ పట్టిస్తున్నారు అంటూ భట్టి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ స్కూళ్లపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని ఆయన ఆరోపించారు. అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మన ఊరు-మన బడి బాగా లేదని తాను చెప్పలేదని ఆయన పేర్కొన్నారు. ఆ పథకానికి నిధులు లేవనే తాను చెప్పానన్నారు. సభలో చర్చ నడుస్తుందంటే కారణం తామేనని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు సహకరిస్తేనే సభ నడుస్తుందని ఆయన పేర్కొన్నారు. బిజెపి సభ్యులను ఏకపక్షంగా పంపడాన్ని ఆయన ప్రస్తావించారు. సభ్యులు లేకుండా ఎలా చర్చిస్తారని అన్నారు. అలాగే తాను డిప్యూటి స్పీకర్‌గా ఉండగా తెలంగాణపై ఎంత గలాటా చేసినా పట్టించుకోలేదన్నారు. ఈ క్రమంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ తాము గలాటా చేసి, బెంచీలు ఎక్కినందువల్లనే తెలంగాణ వచ్చిందన్నారు. ఇప్పుడు అంతా మంచిగా చర్చించు కోవాలన్నదే తమ ఉద్దేశ్యమన్నారు. తిరిగి భట్టి మాట్లాడుతూ పాఠశాలలో చాలా ఖాళీలు ఉన్నాయన్నారు. పాఠశాలలో పనిచేసే వారి స్వీపర్ల జీతాలు ఇంకా 2000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని ఆయన తెలిపారు. మన ఊరు మన బడి పథకానికి స్టేట్ బడ్జెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.ఏసీడీపీ నిధులను కేటాయించడం మంచి పద్ధతి కాదన్నారు. ఇన్ఫ్రాస్టక్చర్‌తో పాటు పాఠశాలలో ఖాళీలు ఉండకుండా చూడాలని ఆయన కోరారు. ప్రభుత్వ స్కూల్ లో టీచర్ లు లేక ఇబ్బంది పడుతున్నారని, స్వీపర్లకు ఇంకా రూ. 2500 జీతమే ఇస్తున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా వాళ్ళను రెగ్యులర్ చేయండి? జీతాలు పెంచండని ఆయన డిమాండ్ చేశారు. మన ఊరు..మన బడి కి నిధులు పెట్టి పని చేస్తే బాగుంటుందని, ఎమ్మెల్యే ఫండ్ నుండి కట్ చేసి ఇస్తే? ఏం లాభం అని ఆయన వ్యాఖ్యానించారు. ఇది మంచి పద్ధతి కాదని, నేను చదువుకునే రోజుల్లో కూడా సింగల్ టీచర్ ఉ ండేదని, ప్రభుత్వ స్కూల్ అంటే అప్పట్లో అందరూ దృష్టి పెట్టే వాళు ్ళ అని ఆయన వెల్లడించారు. కానీ ఇప్పుడు ప్రజలు పెద్దగా దృష్టి పెట్టే వాళ్ళు లేరని ఆయన వ్యాఖ్యానించారు. అయితే మంత్రి గంగుల కమలాకర్ లేచి కాంగ్రెస్ మయాంలో కార్యకర్తలు చెప్పిన వారికే నిధులు ఇచ్చారని అన్నారు. అప్పుడు శ్రీధర్ బాబు మంత్రిగా ఉ న్నాడని అన్నారు. దీనికి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అప్పట్లో అంతా ఓ పద్ధతి ప్రకారం నిధుల కేటాయింపు ఉండేదన్నారు. శాసనసభ చరిత్రలోనే ఆరేడు రోజుల్లో బడ్జెట్‌ను సమావేశాలను ముగించిన ఘనత టీఆర్ఎస్‌దేనని శ్రీధర్‌బాబు దెప్పి పొడిచారు. దీంతో శ్రీధర్‌బాబు వ్యాఖ్యలపై మంత్రి ప్రశాంత్‌రెడ్డి స్పందించారు. పద్దులపై కాంగ్రెస్ పాలనలో ఎప్పుడైనా చర్చ జరిపారా అని మంత్రి ఎదురు దాడికి దిగారు. ఎన్ని రోజులైనా చర్చకు తాము సిద్ధమని మంత్రి తెలిపారు. ఇంచార్జ్ మంత్రి సంతకం లేకుండా జిల్లాలో ఏ ఒక్కపని జరగదని కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆరోపించారు. శ్రీధర్‌బాబు వ్యాఖ్యలపై మంత్రి తలసాని స్పందించారు. రాజకీయ సంప్రదాయాలకు పురుడు పోసిందే కాంగ్రెస్ అని తలసాని పేర్కొన్నారు. మంచిని ప్రతిపక్షం అస్సలు ఒప్పుకోవడం లేదని తలసాని అన్నారు.

### కంటోన్మెంట్ అధికారుల తీరుపై
# కేటీఆర్ గుస్సా

మొదటిపేజీ తరువాయి..

ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర బీజేపీ నేతలపై విరుచుకుపడ్డారు. ప్రశ్నోత్తరాల సందర్భంగా కార్వాన్ నియోజకవర్గంలో నెలకొన్న నాలాల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నకు మంత్రి కేటీఆర్ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ అధికారులు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకోమన్నారు. ఒక వైపు కంటోన్మెంట్‌లో చెక్ డ్యాం కట్టి నీళ్లు ఆపడంతో నదీం కాలనీ మునిగిపోతోంది. శాతం చెరువు నుంచి గోల్కొండ కిందకు ఏఎస్ఐ అనుమతి తీసుకొని నీళ్లు వదులుదామంటే అక్కడ ఏఎస్ఐ అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఇలా కంటోన్మెంట్, ఏఎస్ఐ అభివృద్ధికి అడ్డు పడుతోందని విమర్శలు గుప్పించారు. ఇది మంచి పద్ధతి కాదు.. కంటోన్మెంట్ అధికారులను తక్షణమే పిలిచి మాట్లాడాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీని ఆదేశిస్తామని మంత్రి తెలిపారు. ఒక వేళ వారు వినకపోతే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఇష్టమొచ్చినట్లు రోడ్లు బంద్ చేస్తాం.. నాలాల మీద చెక్ డ్యాంలు కడుతామంటే చూస్తూ ఊరుకోమంటూ తేల్చి చెప్పారు. అవసరమైతే కంటోన్మెంట్‌కు మంచినీళ్లు, కరెంట్ బంద్ చేస్తాం. అప్పుడైనా దిగిరారా అంటూ అసెంబ్లీ వేదికగా మండిపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి అడ్డుపడుతున్న కంటోన్మెంట్ అధికారులపై మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కంటోన్మెంట్ అధికారులు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. వాళ్లు రోడ్లు బంద్ చేస్తే.. తాము కరెంట్, నీళ్లు బంద్ చేస్తామని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణ వేరే దేశం అన్నట్టు కేంద్రం విచ్చలవిడిగా ప్రవర్తిస్తోంది. హైదరాబాద్‌లో ఉంటున్నప్పుడు కంటోన్మెంట్ కలిసిమెలిసి ఉండాలి. కానీ ఇష్టమొచ్చినట్లు రోడ్లు బంద్ చేస్తాం.. నాలాల మీద చెక్ డ్యాంలు కడుతామంటే మేం కూడా ఊరుకోం అని కేటీఆర్ హెచ్చరించారు. ప్రజల కోసం ఎంతకైనా తెగిస్తాం. అవసరమైతే మంచినీళ్లు, కరెంట్ బంద్ చేస్తాం. అప్పుడైనా దిగిరారా అని కేటీఆర్ పేర్కొన్నారు. కంటోన్మెంట్ అధికారులను తక్షణమే పిలిచి మాట్లాడాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీని ఆదేశిస్తామని కేటీఆర్ తెలిపారు. ఒక వేళ వారు వినకపోతే తీవ్రమైన చర్యలకు, కఠిన చర్యలకు కూడా వెనుకాడొద్దని.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున శాసనసభలో చెప్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. పైసా సాయం చేయరు కానీ పని చేస్తున్న ప్రభుత్వానికి అవరోధం కలిగించడం సరికాదని కేటీఆర్ మండిపడ్డారు.

## నియోజకవర్గానికో ఉచిత స్టడీసర్కిల్

### ఉచిత అల్పాహార, భోజనాలు కల్పించాలి
### సీఎం కేసీఆర్‌కు లేక రాసిన బండి సంజయ్

హైదరాబాద్,మార్చి12: పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ యువతీ యువకులకు అసెంబ్లీ నియోజకవర్గానికొక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. అలాగే వారికి ఉచిత అల్పాహార,భోజన సదుపాయాలు కూడా కల్పించాలన్నారు. దదీంతో వారు ఉద్యోగాన్వేషణలో ఖర్చుల బారిన పడకుండా ఉంటారని అన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాశారు. ప్రభుత్వ ఉద్యోగాల పోటీ గత రెండేండ్లుగా కోవిడ్ మహమ్మారి వల్ల తలెత్తిన ఆర్థిక ఇబ్బందుల వల్ల యువతీ, యువకులు పోటీపరీక్షల కోసం పెద్ద ఎత్తున ఖర్చుపెట్టే పరిస్థితి లేదన్నారు. మారుమూల గ్రామాల నుంచి శిక్షణ కొరకు జిల్లా కేంద్రాలకు రావడం నిరుద్యోగ యువతకు వ్యయ ప్రయాసలతో కూడిన అంశం కాబట్టి నియోజకవర్గానికొక ఉచిత స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు అదనపు ఖర్చులు తగ్గించాలి. ఈ కోచింగ్ కేంద్రాలలో శిక్షణ పొందే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా అల్పాహారం, భోజన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉ చిత రవాణా సౌకర్యం కూడా కల్పించాలి. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో ఫీజుల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి ఫీజులు నియంత్రించాలి. పార్టీల ద్వారా ఏర్పాటు చేసే కోచింగ్ సెంటర్ల వల్ల అభ్యర్థుల్లో రాగద్వేషాలు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో టీశాట్, ప్రభుత్వ స్టడీ సర్కిల్స్, కోచింగ్ కేంద్రాల ద్వారానే నిరుద్యోగ యువతకు శిక్షణనివ్వాలన్నారు. ప్రతి జిల్లా, నియోజకవర్గ కేంద్రాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలి. నిరుద్యోగ యువతకు అవసరమైన కోచింగ్ మెటీరియల్ ఉచితంగా అందించాలి. వెంటనే టెట్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించాలని పేర్కొన్నారు.

## వైద్యవృత్తిని సవాల్‌గా తీసుకుని సాగాలి

### గర్భిణులు ఊరన్ మాత్రలు వేసుకునేలా ప్రోత్సహించాలి
### వైట్ కోట్ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ తమిళసై
### సీఎం కేసీఆర్ ఆరోగ్యంపై ఆందోళన..
### త్వరగా కోలుకోవాలంటూ పుష్పగుచ్ఛంతో పాటు సందేశం




భువనగిరి,మార్చి12: ఐరన్ మాత్రలపై గర్భిణులకు అవగాహన కల్పించాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వైద్యులకు సూచించారు. పిల్లలు నల్లగా పుడతారని ఐరన్ మందులను వేసుకోకుండా పడేస్తున్నారని చెప్పారు. గర్భిణిలు ఐరన్ గోలీలు వేసుకోవాలని చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ ఎయిమ్స్ దవాఖానలో 2021-2022 బ్యాచ్ విద్యార్థులు కోర్సులో చేరుతున్న సందర్భంగా నిర్వహించిన వైట్‌కోట్ వేడుకల్లో గవర్నర్ తమిళిసై పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు అందుబాటులోకి రావాలన్నారు. వైద్య వృత్తిని ఆస్వాదిస్తూ నేర్చుకోవాలని సూచించారు. వైద్యవిద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నదని చెప్పారు. వైద్య వృత్తి కష్టమైనా డిప్రెషన్ కి గురికావద్దని వైద్యవిద్యార్థులకు సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలో కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నా అన్నారు గవర్నర్. ఆయుష్మాన్ భారత్, జన ఔషధి పథకాలను సద్వినియోగం పరుచుకోవాలన్నారు. బీబీ నగర్ ఎయిమ్స్ తెలంగాణ గౌరవ చిహ్నం అన్నారు. ప్రతి రాష్ట్రంలో ఇలాంటి ఆసుపత్రులు కావాలని కోరుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం కష్టం అనిపించినా జాగ్రత్తగా చేయాలన్నారు. వైట్ కోటు అనేది సేవకు,స్వచ్ఛతకు చిహ్నం. వైద్య వృత్తి కష్టమైనా డిప్రెషన్ కు లోనుకాకుండా ముందుకు సాగాలి. వైద్య విద్యార్థులు పరిశోధన, విద్య, ఆటలలో అన్ని రంగాల్లో పాల్గొంటూ సంతోషంగా వైద్య విద్యను అభ్యసించాలి. ప్రధాన మంత్రి మోడీ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నారు. దేశ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు ప్రధాని మోడీ. ఆయుష్మాన్ భారత్ లోనే కాదు ఆసియాలోనే అతిపెద్ద పథకం అని తమిళి సై సౌందరరాజన్ అన్నారు. సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని భగవంతున్ని పార్థిస్తున్నానని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధ పథకాలను సద్వినియోగం పరుచుకోవాలన్నారు. బీబీ నగర్ ఎయిమ్స్ తెలంగాణ గౌరవ చిహ్నంగా పేర్కొన్నారు. ప్రతి రాష్ట్రంలో ఇలాంటి ఆసుపత్రిలు కావాలని కోరుకున్నారు. ప్రధాని మోదీ ప్రజల ఆరోగ్య విషయంలో ప్రత్యేక దృష్టి సారించారని గవర్నర్ తమిళిసై తెలిపారు. స్వల్ప అనారోగ్యానికి గురైన సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ పుష్ప గుచ్ఛం పంపించారు. 'సీఎం త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ప్రార్థిస్తున్నాను. చిన్నపాటి అనారోగ్య సమస్యలతో కేసీఆర్ ఆస్పత్రికి వెళ్లారని తెలిసి ఆందోళనకు గురయ్యాను' అని పుష్పగుచ్ఛంతో పాటు పంపిన లేఖలో గవర్నర్ తమిళిసై తెలిపారు. కాగా... నిన్న అస్వస్థతకు గురైన ముఖ్యమంత్రి కేసీఆర్ సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి వెళ్లి పలు వైద్య పరీక్షలు చేయించుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయన వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. కేసీఆర్ ఆరోగ్యంపై ఆరా తీసిన గవర్నర్ పై విధంగా స్పందించారు.

## కోమటిరెడ్డి, జీవన్ రెడ్డిల మధ్య సంవాదం

### కేసీఆర్‌ను ఏమయినా అంటే ఊరుకునేది లేదన్న జీవన్

హైదరాబాద్,మార్చి12: ఆర్మూర్ టీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిల మధ్య ఈ ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. సీఎల్పీ కార్యాలయంలో శనివారం వీరిద్దరూ ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు. 'జీవన్.. మా గురించి చాలా మాట్లాడుతున్నావు ఏంటి..?' అని ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రశ్నించారు. దీనికి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి స్పందిస్తూ.. 'అవును మా బాస్‌ను ఒక్క మాట అంటే వంద మాటలంటాం.. బరాబర్‌గా అంటాం' అని అన్నారు. నేను సీఎం కేసీఆర్‌ను ఏం అనలేదు.. మీడియా వాళ్లు కేసీఆర్‌కు హెల్త్ బాగోలేదని చెబితే.. 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు చూసి ఏమో అని మాత్రమే అన్నానని రాజగోపాల్ రెడ్డి జవాబిచ్చారు. అసలు సీఎం కేసీఆర్ హాస్పిటల్‌కు వెళ్లిన విషయం తనకు తెలియదని, తనకు పైనుంచి ఆదేశాలు ఉన్నందునే నిన్ను తిట్టాను అని జీవన్ రెడ్డి తెలిపారు. మేము తెలంగాణ తెస్తే మమ్మల్నే తిడుతున్నారని రాజగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవి త్యాగం చేసినందుకు తమ కుటుంబంపై తమకు గౌరవం ఉ ందని జీవన్ రెడ్డి తెలిపారు. సోనియా గాంధీని ఎప్పుడూ విమర్శించ మని, ఎందుకంటే ఆమె తెలంగాణ ఇచ్చిన దేవత.. తాము కేవలం రాహుల్ గాంధీ, కాంగ్రెస్‌ను తిడతామన్నామని పేర్కొన్నారు. అయితే తెలంగాణలో కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అధికారంలోకి రాదని, మరో 20 ఏళ్లు టీఆర్ఎస్ అధికారంలో ఉంటుందని జీవన్ రెడ్డి తెలిపారు. అనంతరం ఇరువురు నేతలు ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. మరోవైపు సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై .జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో




మండిపడ్డారు. ఈ మేరకు అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద శనివారం ఆయన మాట్లాడుతూ.. జనరల్ హెల్త్ చెకప్ కోసం సీఎం కేసీఆర్ ఆస్పత్రికి వెళ్లారని అన్నారు. అయిదు రాష్ట్రాల్లో కాంగ్రెస్, బీజేపీలు గెలిస్తే తమకేంటని.. ఓడితే తమకేంటన్నారు. ఆ రెండు పార్టీలు కట్టగట్టుకొని ఎక్కడైనా దూకి చస్తే తమకేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌ది మామూలు గుండె కాదని, కోట్లాది మంది అభిమానం ప్రజల అభిమానం పొందిన గుండెని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలను మట్టి కరిపించిన ఉక్కు గుండె అని చెప్పుకొచ్చారు.

## దేశానికి ఆదర్శంగా తెలంగాణ పథకాలు

### విద్యా,వైద్య రంగాల్లో గణీనీయమైన మార్పులు
### సీఎం కేసీఆర్ విజన్ వల్లనే సాధ్యమయ్యిందన్న గ్యాదరి కిశోర్

హైదరాబాద్,మార్చి12: తెలంగాణలో వివిధ అభివృద్ధి,సంక్షేమకార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని టీఆర్ఎస్ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ అన్నారు. అనేక రంగాలు ఇప్పుడు పురోగమిస్తున్నాయని ఇందుకు సిఎం కెసిఆర్ కృషి కారణమని అన్నారు. శాసనసభలో బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా విద్యపై గ్యాదరి కిశోర్ మాట్లాడారు. అగ్రికల్చర్, ఇరిగేషన్‌తో పాటు ఎడ్యుకేషన్, హెల్త్ రంగాలపై సీఎం దృష్టి సారించారని కిశోర్ తెలిపారు. ఈ నాలుగు రంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవబోతుందన్నారు. విద్య మార్పుల కోసమే కాదు.. సమూలమైన మార్పుల కోసం అని భావించాలని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు తన బడ్జెట్ ప్రసంగంలో చదివి వినిపించారని టీఆర్ఎస్ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ గుర్తు చేశారు. కేజీ టు పీజీ విద్యను కేసీఆర్ ప్రవేశపెట్టారు. ప్రపంచానికి ధీటుగా విద్యార్థులను తీర్చిదిద్దు తున్నామని తెలిపారు. కేజీ టు పీజీపై కేసీఆర్ మూడు రోజుల పాటు చర్చించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని చెప్పి 125 గురుకుల పాఠశాలలను మంజూరు చేస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. దశల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు అత్యంత అద్భుతంగా కొనసాగుతున్నాయి. విద్యతోనే మార్పు సాధ్యమవుతుందని కేసీఆర్ నమ్ముతారు. గురుకుల పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి రూ. లక్షా 25 వేల చొప్పున ఖర్చు అవుతుందన్నారు. నిరుపేద విద్యార్థులకు లాభం చేకూరే విధంగా రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్వహిస్తున్నామని తెలిపారు. రెగ్యులర్, ప్రొఫెషనల్ డిగ్రీ విద్యార్థులకు సమానంగా డైట్ ఛార్జీలు అందుతున్నాయని చెప్పారు. మహిళలకు ప్రత్యేకంగా 46 మహిళా డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేశారు. ఐదింటిలో పీజీ కోర్సులను ప్రవేశపెట్టారు. మహిళలకు ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని బ్జడెట్‌లో చెప్పడం అభినందనీ యమన్నారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా గురుకుల, ప్రభుత్వ హాస్టళ్లల్లో సన్నబియ్యంతో భోజనం పెడుతున్నామని పేర్కొన్నారు. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులను కేంద్రం గాలికి వదిలేసింది. కానీ సీఎం కేసీఆర్ మోడల్ స్కూల్స్‌ను కొనసాగిస్తామని చెప్పి, ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్స్ తెరిచి, జీతాలను ఇస్తున్నారు. మోడల్ స్కూల్స్ అద్భుతంగా నడుస్తున్నాయని చెప్పారు. తెలంగాణపై కేంద్రం వివక్ష కొనసాగిస్తుందన్నారు. ఏకమైన తెలంగాణను ఆగం చేసేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తుందని ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ మండిపడ్డారు.

# కేసు నమోదు, రిమాండ్

**మల్లాపూర్ మార్చి 12 (ప్రజామంటలు):** రేగుంట గ్రామం నందు గౌడ కుల సంఘం మీటింగ్ లో జరిగిన నా గొడవ ను దృష్టిలో పెట్టుకుని ఎనగందుల రాములు మరియు అతని కొడుకులు రాజేష్, సురేషు లు రంగు తిరుపతి గౌడ్ మరియు అతని కొడుకు వెంకటేష్ గౌడ్ ని రేగుంట గ్రామ శివారు దగ్గర అడ్డగించి కర్రలతో విచక్షణా రహితంగా కొట్టినారు. ఈ క్రమంలో ఆ గ్రామానికి చెందిన ఎండి సత్తార్ కి కూడా గాయాలయ్యాయి. సత్తార్ యొక్క ఫిర్యాదు మేరకు పై ముగ్గురి పై కేసు నమోదు చేసి రిమాండ్ చేయడం జరిగిందని ఎస్ఐ నవీన్ తెలిపారు.



తన పుట్టినరోజును పురస్కరించుకొని టిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, తెలంగాణ పురపాలక & ఐటి శాఖా మాత్యులు కల్వకుంట్ల తారక రామారావుని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ చైర్మెన్ నాగుర్ల వేంకటేశ్వర్లు.




కరీంనగర్ జిల్లా అభివృద్ది సమన్వయ మరియు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ మరియు అధికారులతో సమావేశమై జిల్లాలో జరుగుతున్న ప్రాజెక్టులు, నిర్వహణపై చర్చించిన ఎంపీ బండి సంజయ్ కుమార్.



లోయర్ మానేరు డ్యాం నుండి కరీంనగర్ పట్టణ ఫిల్టర్ బెడ్ కు వచ్చే రా వాటర్ పైపులైను పురాతనమైనంధువలన మద్యలో త్రుప్పు పట్టి ఉండడం వల్ల నూతన పైపు లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు.



బండి సంజయ్ భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా ఆశీస్సులు ఆశీర్వచనం అందించిన శ్రీ శ్రీ శ్రీ విశ్వేశ్వర మహా పీఠం శ్రీ శ్రీ శ్రీ ప్రణవానంద స్వామి

# జాతీయ లోక్ ఆధాలత్‌లో 200కు పైగా కేసుల పరిష్కారం



**జన్నారం మార్చి 12 (ప్రజామంటలు):** జన్నారం మండలంలో వివిద ప్రాంతాలలో మాస్క్ లు దరించకుండా ఓపెన్ ప్లేస్ లలో మద్యం సేవించడం మరియు మద్యం సేవించి వాహనాలు నడపడం మరియు వివిద రకాల కేసులను జాతీయ లోక్ ఆధాలత్ లో భాగంగా లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు యందు పరిష్కరించడం మరియు జరిమానాలు విదించడం జరిగింది. మాస్క్ లు దరించకుండా ఓపెన్ ప్లేస్ లలో మద్యం సేవించిన 141 కేసులలో రూ. 64,300 లు, మద్యం సేవించి వాహనం నడిపిన 62 కేసులలో రూ. 1,17,600/- జరిమానాలు విధించి 12 కేసులలో రాజీ చెయ్యడం జరిగినదని జన్నారం ఎస్ఐ పి. సతీష్ పేర్కొన్నారు.

# బన్సీలాల్ పేటలో ముమ్మరంగా వాటర్ వర్క్స్ పనులు

**సికింద్రాబాద్ మార్చి 12 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట లో నూతనంగా నిర్మిస్తున్న సీవరేజీ లైన్ పనులను జీ.హెచ్.ఎమ్.సీ. వాటర్ వర్క్స్ అసిస్టెంట్ ఇంజనీయర్ సంధ్య



శనివారం స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేసి లైన్ ను స్థానికులకు అందుబాటులోకి తేవాలని ఏఈ సంధ్య కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అలాగే సీసీ నగర్ లో కొత్త వాటర్ పైప్ లైన్ నిర్మించాలని స్థానికులు డివిజన్ సీనియర్ టీ ఆర్ ఎస్ నాయకులు కుర్మ లక్ష్మీపతికి వినతిపత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ షేక్ జావీద్, మైనార్టీ సెల్ నాయకులు రుక్మోద్దీన్, అబ్బాస్, అన్వర్, ఆదమ్, హుస్సేన్, ఫావిల్, జహంగీర్, మురళీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సేవా కేంద్రాన్ని పునరుద్ధరించాలి

**భీమదేవరపల్లి మార్చి 11 (ప్రజామంటలు):** ములుకనూర్ గ్రామ పంచాయతీలో విద్యుత్ వినియోగ దారుల సేవా కేంద్రాన్ని పునరుద్ధరించాలని ములుకనూర్ ప్రజలు కోరుతున్నారు. గతంలో కరెంట్ బిల్లులు చెల్లించాలంటే ప్రతి



నెల నిర్ణీత తేదీలలో ప్రజలు గ్రామ పంచాయతీలో చెల్లించేవారు. దాదాపు 30 సం.లకు పైగా గ్రామ పంచాయతీలో కరెంట్ బిల్లులు చెల్లిస్తూ ఉండేవారు. ఐతే ములుకనూర్ విద్యుత్ కేంద్రంలో ఇఆర్ఓ కార్యాలయం ఏర్పాటు చేసినందున గ్రామ పంచాయతీలో ఉన్న సేవా కేంద్రాన్ని అధికారులు తీసేశారు. అప్పటినుండి ప్రజలకు కష్టాలు ప్రారంభ మయ్యాయి. ముఖ్యముగా మహిళలు, వృద్ధులు కరెంట్ బిల్లు చెల్లించాలంటే సబ్ స్టేషన్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి చెల్లించాలి. రూరల్ బ్యాంక్, శ్రీనివాసనగర్, తెనుగువాడ, కొత్త శివాలయం, అంగడి బజార్, గ్రామ పంచాయతీ, మధ్య బస్టాండ్ తదితర ప్రాంతాల వారు ప్రధాన కార్యాలయానికి వెళ్లాలంటే ఆటోలోనే వెళ్ళాలి. ఆటో లోకల్ చార్జీలు 50 రూ.ల నుండి 150 వరకు వసూలు చేస్తున్నారు. కరెంట్ బిల్లుకంటే ఆటో ఛార్జిలే ఎక్కువ వుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన కార్యాలయంలో కనీసం నిలుచునేందుకు నీడ, తాగేందుకు నీరు కూడా లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే సిబ్బంది కొరత కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మేజర్ గ్రామ పంచాయతీకి సరిపడా లైన్మెన్, హెల్పర్స్ ఉండాలి. ప్రస్తుతం ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు.

**ప్రజల విన్నపం :** ములుకనూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో నెలలో వారం రోజులు విద్యుత్ సేవా కేంద్రాన్ని పునరుద్ధరణ చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సత్వరమే సేవా కేంద్రాన్ని పునరుద్ధరణ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్మాణ అనుమతులకు దరఖాస్తు చేయాలి

### మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి

**జగిత్యాల మార్చ్ 12 (ప్రజామంటలు):** మున్సిపల్ కార్యాలయాలో పట్టణములోని లైసెన్స్ సర్వేయర్ల, ఇంజినర్లతో ఏర్పాటు చేసిన సమావేశములో మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఇంటి నిర్మాణం కొరకు ప్లానింగ్ నిమిత్తం లైసెన్స్ ఇంజినీర్, సర్వేయర్ వద్దకు వస్తారని ఆ సమయములో మీరు నిర్మాణదారునికి మున్సిపల్ ఆక్ట్ 2019 మరియు టి.యస్.బి.పాస్ పైన అవగాహన కల్పిస్తూ నిబంధనలకు లోబడే నిర్మాణ ప్లాన్ లు ఇవ్వాలని టి.యస్.బి. పాస్ యందు సమర్పించవలసిన డాక్యుమెంట్స్ పైన అవగాహన కల్పించాలని, ప్లాన్ లో సెట్ బ్యాక్స్, బఫర్ జోన్స్, నాలా, ప్రభుత్వ భూములు మరియు ఇతర నిభంధనలు తప్పకుండ పొందుపరచాలని తెలిపారు. 26.08.2020 కన్నా ముందు రిజిస్ట్రేషన్ అయిన స్థలములకు మాత్రమే నిర్మాణ అనుమతి ఇవ్వవచ్చని, ప్రస్తుత రిజిస్ట్రేషన్ ఉన్న యెడల 26.08.2020 కంటే ముందు లింక్ డాక్యుమెంట్స్ సమర్పించాలని, లేని యెడల దరఖాస్తు తిరస్కరించబడుతుందని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భముగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ సేవలలో మ్యుటేషన్, ఇంటి నిర్మాణ అనుమతి, బిర్త్ & డెత్ సర్టిఫికేట్ గాని మిగితా అన్నియు ఆన్లైన్ సేవలు ప్రజలు నేరుగా వియోగించుకోవాలని, ప్రజలు మధ్య దళారులను, బ్రోకర్లను ఆశ్రయించవద్దని, ఎవరికీ లంచాలు ఇవ్వవద్దని కోరారు. ఎవరికైనా ఏదైనా సందేహాలు ఉంటె కార్యాలయ పనివేళ లో మున్సిపల్ అధికారులను గాని, నేరుగా నన్ను గాని, సంప్రదించవచ్చు లేదా మున్సిపల్ కమిషనర్ నెం:



9849905877 కు ఫోన్ లేదా మెసేజ్ చేయవచ్చని తెలిపారు. మున్సిపల్ భవన నిర్మాణ అనుమతి లేకుండా, అనుమతికి విరుద్ధముగా నిర్మించిన కట్టడాలను డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ టీం ద్వారా కూల్చి వేస్తారని, కావున ప్రజలు అందరూ నిభందనలకు లోబడే, నిర్మించుకోవాలని, దళారులను ఆశ్రయించవద్దని, పట్టలు ప్రజలు పట్టణ అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ స్వరూప రాణి కోరారు. ఈ సమావేశములో టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ శ్యాం సుందర్, పట్టణ లైసెన్స్ సర్వేయర్లు, ఇంజినీర్లు, ఆర్కిటెక్చర్లు పాల్గొన్నారు.

# మూగపోయినా తెలంగాణ అక్షరతేజం

### డా. కందికొండ మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు

### అధికార లాంచనలతో ప్రభుత్వం అంతక్రియలు నిర్వహించాలి

### యువ భారత్ చైర్మన్ & ఎన్సీపీ అధికార ప్రతినిధి వైద్య ప్రవీణ్ కుమార్


**సికింద్రాబాద్ మార్చి 12 (ప్రజామంటలు):** తెలంగాణా లోని ప్రముఖ రచయిత లో కందికొండ ఒకరు సినీ రంగం లో ఎన్నో అద్భుతమైన పాటలు అందించారు. అలాగే తెలంగాణా



బోనాలు బతుకమ్మ పండుగల ప్రత్యేక పాటలు అందించి తన ప్రత్యేత చాటుకున్నారు. సినిమా రంగంలో అగ్రకథనాయకుల అందరికి అద్భుతమైన గీతాలు అందించారు. చక్రి, పురి జగన్నాధ్ కలియక లో ఎన్నో మెలోడీస్ ఇచ్చారు. మంగ్లీ, తెలంగాణా సింగర్స్‌కి మంచి గుర్తింపు వచ్చే లిరిక్స్ అందించారు. తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయకులకు అందరికి పాటలు రాశారు. ప్రతి ఒకరికి ఎప్పటికి నిలిచిపోయే పాటలను అందించారు. కందికొండ మరణం తెలుగు జాతికి తీరని లోటని వైద్య ప్రవీణ్ కుమార్ అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాని జగన్మాతాను కోరుకుంటున్నాను మరియు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తెలంగాణా ప్రభుత్వం అధికార లంచనలతో అంతక్రియలు నిర్వహించి తగిన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వం కు విజ్ఞప్తి జేశారు. నివాళులు అర్పించిన వారిలో పటాస్ శ్రీకాంత్, ఒక్కళం మహేష్, విజయ్ కాంత్, బన్ని, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి మండల బిజెపి బూత్ కమిటీ సన్నాహక సమావేశం


**మెట్ పల్లి మార్చి 12 (ప్రజామంటలు):** మెట్‌పల్లి మండల బిజెపి బూత్ కమిటీ సన్నాహక సమావేశం విఆర్ఏ%శ్రీ% గార్డెన్‌లో జరిగింది. ఈ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... బూత్ కమిటీ అధ్యక్షులుగా మరియు కార్యవర్గం సభ్యులుగా ఎన్నికైన వారు మన పార్టీ విజయాలు తెలపాలని ప్రధానమంత్రి మోడీ చేస్తున్న ప్రజ సంక్షేమ పథకాలు వివరించి తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్ మండల అధ్యక్షుడు
కొమ్ముల రాజ్ పాల్ మండల ఇన్చార్జి యాదగిరి బాబు జిల్లా



పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వచ్చేది మన బిజెపి పార్టీ అధికారంలో ఉండేది మన పార్టీ బిజెపి పార్టీ అందుకు బూత్ కమిటీ అధ్యక్ష కార్యవర్గం సభ్యులు పార్టీ ప్రచారంలో భాగంగా యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పార్టీకి కట్టుబడి గ్రామంలోని ప్రతి ఇంటికి బిజెపి కార్యకర్తలు వెళ్లాలని వారికి కార్యవర్గ సభ్యులు బత్తిని శంకర్ గౌడ్ యువ మోర్చా అధ్యక్షులు పీసు రాజేందర్ రెడ్డి, శ్రీధర్ ఎంపిటిసి శివ భోగ గంగాధర్, ఆకుల శ్రీనివాస్, పులి సంజీవ్, మహేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, సాయి కృష్ణ, నరేష్, కానూరి దశరథం, చిలివేరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా కాలూరి మల్లికార్జునచారి

**జనగామ మార్చి 12 (ప్రజామంటలు):** ప్రపంచ వ్యాప్తంగా హస్తకళలకు గుర్తింపు పొందిన పెంబర్తి గ్రామంలోని విశ్వకర్మ సహకార పరపతి సంఘం వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంస్థ స్థాపించి 26 సంవత్సరాలు దాటి 27 వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా సభ్యులు సమావేశమై అభివృద్ధి పథంలో నడిపించుటకు ప్రతి సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సమావేశంలో విశ్వకర్మ సహకార పరపతి సంఘ సమక్షంలో ఏకగ్రీవంగా కాలూరి మల్లికార్జున చారి అధ్యక్షునిగా, రాగి బాల చారి కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాలూరి మల్లికార్జునచారి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు. ఈ సమావేశంలో బుచ్చయ్య చారి, జనార్ధన్ చారి, వేణు లక్ష్మణాచారి, సాంబే శ్వర్, నాగరాజు, శంకర్, వీరన్న, శ్రీను, రాము పాల్గొన్నారు.





# మాస్టర్ అబ్బాస్‌కు అభినందనలు

**జనగామ మార్చి 12 (ప్రజామంటలు):** ప్రపంచ రికార్డు సాహసం చేసిన జనగామకు చెందిన విద్యార్థులు రుద్ర, అనూషలను ఇరువురికి శిక్షణ ఇచ్చిన మాస్టర్ అబ్బాస్ ను తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిని హరీష్ జనగామలో శనివారం అభినందించారు. జనగామ జిల్లా కేంద్రంలోని అబ్బాస్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు రుద్ర 56 నిమిషాల్లో 2022 గుంజీలు, అనూష 13 ని.లో 2022 పంచ్ లు కొట్టి ప్రపంచ రికార్డు సృష్టించిన సందర్భంగా ప్రశంసలు అందుకున్నారు.

# ఓపెన్ స్కూల్ తరగతులను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు సరిత

**హుజూరాబాద్ మార్చి 12 (ప్రజామంటలు):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజూరాబాద్ లో నిర్వహించుచున్న తరగతులను సార్వత్రిక విద్యాపీఠం రాష్ట్ర పరిశీలకులు గంట సరిత సందర్శించారు. ఆమె విద్యార్థులను



ఉద్దేశించి మాట్లాడుతూ అనేక కారణాలతో విద్యను కొనసాగించలేని వారి కోసం తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఎంతో దోహదపడతుందని, బోధకులు మీకున్న అనుమానాలను నివృత్తి చేస్తారని అన్నారు. విద్యతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సార్వత్రిక విద్యాపీఠం జిల్లా కో-ఆర్డినేటర్ చల్వాజి నాగేశ్వర్ రావు, పాఠశాల కో-ఆర్డినేటర్ పుల్లూరి సత్యనారాయణరావు, బోధకులు జక్కు కృష్ణమూర్తి గౌడు, అరిగెల సమ్మయ్య, ముస్థాక్ ఆహ్మద్, తాళ్లపెల్లి అమరేందర్ గౌడు, రంగు దామోదరా చారి, కత్తేర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

### - జిల్లా న్యాయమూర్తి

**జగిత్యాల మార్చ్ 12 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోర్టులో మెగా లోక్ అదాలత్ శనివారం జరిగింది. రాజీ మార్గమే రాజ మార్గమని జిల్లా న్యాయ మూర్తి సుదర్శన్ అన్నారు. శనివారం జిల్లా న్యాయ స్థానములో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. రాజీ మార్గం ద్వారా కేసును పరిష్కరించుకు



నెందుకు పెద్ద సంఖ్యలో కక్షి దారులు కోర్టుకు వచ్చి కేసులను పరిష్కరించు కున్నారు. జిల్లా న్యాయమూర్తి సుదర్శన్ పలువురు జడ్జిలు, న్యాయవాదులు హాజరైన ఈ కార్యక్రమం లో కక్షి దారులకు అవగాహన కల్పించారు. పిట్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, రాజీకి ఆమోదయోగ్యమైన క్రిమినల్ కేసులతో పాటు, సివిల్ దావాలు, మోటార్ వాహన దారుల యాక్సిడెంట్ కేసులు ఇన్సూరెన్స్, (నష్టపరిహారం) కోరుతూ దాఖలైన కేసులను పరిష్కరించుకున్నారు. భారీగా తరలివచ్చిన కక్షి దారులతో జగిత్యాల కోర్టు ప్రాంగణం సందడిగా మారింది.

# జగిత్యాలలో 23 వరకు మంచినీటి సరఫరాకు అంతరాయం

**జగిత్యాల మార్చి 12 (ప్రజామంటలు):** కొత్త బస్టాండ్ వాటర్ ట్యాంకు వద్ద మిషన్ భగీరథ పనుల దృష్ట్యా ఈనెల 23 వరకు కొత్తబస్టాండ్ వాటర్ ట్యాంకు పరిధిలో గల ప్రాంతములు (కొత్త బస్టాండ్, అరవింద నగర్, పురాణిపేట్, మోతె మాలవాడ, శ్రీరాంనగర్, ఎల్.జి. రాం లాడ్జ్ ఏరియా, వాణినగర్, బీట్ బజార్, తులసీనగర్, భాగ్యనగర్, అటవీశాఖ కార్యాలయం దగ్గర ప్రాంతములు, కృష్ణానగర్, సాయిరాం నగర్, గోవిందపల్లి, బస్ డిపో ఏరియా, టవర్ ఏరియా, మోచిబజార్, కరీంనగర్ రోడ్డు, ఇస్లాంపుర, అంగడిబజార్ లోని కొన్ని ప్రాంతములలో మరియు తదితర ప్రాంతములలో) లలో నీటి సరఫరా నిలిపివేయబడును. మరియు ట్యాంకర్ల ద్వార రోజు విడిచి రోజు త్రాగునీటి సరఫరా చేయబడును. ప్రజలు గమనించి నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని కోరారు.

# అనారోగ్యంతో మృతి చెందిన ప్రముఖ సినీ గేయరచయిత కందికొండ యాదగిరి

**వరంగల్ మార్చి12 (ప్రజామంటలు):** నర్సంపేట మండలం నాగుర్లపల్లి గ్రామంలో కందికొండ జన్మించారు. మొదట్లో జానపద గీతాలు రాసిన కందికొండకు సినీ సంగీత దర్శకుడైన చక్రితో సాన్నిహిత్యం ఏర్పడింది. అలా ఆయన సినిమా సాహిత్యం వైపు అడుగులు వేశాడు. తొలిసారిగా చక్రి సంగీత దర్శకత్వం వహించిన ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం చిత్రంలో మళ్లి కూయవే గువ్వా పాట రచనతో సినీ సాహిత్యంలో అడుగుపెట్టారు. ఆ పాట చాలా ప్రాచుర్యం పొందింది. సంగీత దర్శకుడు చక్రి, దర్శకుడు పూరీ జగన్నాథ్ సినిమాలకు పాటలు రాసి గేయరచయితగా నిలదొక్కుకున్నాడు. ఆంధ్రావాలా, అల్లరి పిడుగు, అప్పుడు, ఒక రాధ ఇద్దరి కృష్ణుల పెళ్ళి, చక్రం



ఇలా ఎన్నో సినిమాల్లో అద్భుతమైన లిరిక్స్ అందించారు. కందికొండ సినీరంగంలో అడుగుపెట్టిన నాటి నుండి పన్నెండేళ్ళ సినీ ప్రస్థానంలో వేయికి పైగా పాటలు రాశారు. అంతేకాకుండా తెలంగాణ నేపథ్యంలో ఎన్నో జానపద గీతాలు కూడా రచించారు. కందికొండ రాసిన బతుకమ్మ పాటలు జనాల గుండెల్లో నాటుకుపోయాయి.



మల్యాల మండల తాటిపల్లి గ్రామ ఉప సర్పంచ్ పొన్నం జమున తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపి జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు. వెంట ఉన్న ఓబీసీ జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, బీజేపీ నాయకులు ముదుగంటి రాజు, మల్లేశం గౌడ్



మల్యాల మండల లంబాడిపల్లిలో శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు. పాల్గొన్న కొక్కు గంగాధర్, బింగి వేణు, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, గాజుల మల్లేశం, ముదుగంటి రాజు, నీలం రవి, రాచర్ల తిరుపతి, పిల్లి రాజశేఖర్, గవాస్కర్, సత్యం, తిరుపతి, కార్యకర్తలు

## గ్రామాల అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి

**తరిగొప్పుల మర్చి12 (ప్రజామంటలు):** మండలంలోని బొత్తలపర్రె గ్రామంలో సర్పంచ్ భూక్య కమల రవి అధ్వర్యంలో పలు సి.సి. రోడ్డు లు నిర్మాణం చేపట్టారు. ఈ నిధులు జెడ్.పి.టి.సి. నిధుల నుంచి ఐదు లక్షలు, విజీఎస్ నిధుల నుంచి ఐదు లక్షల రూపాయలతో సి సి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని ప్రతి



గ్రామ రూపురేఖలే మారుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్య జూమ్ లాల్ నాయక్, ఉప సర్పంచ్ దేవ్ సింగ్, పిఎసిఎస్ డైరెక్టర్ సుంకరి రాజయ్య, తెరాస మండల అధ్యక్షుడు పింగళి జగన్మోహన్ రెడ్డి, కుర్ర మల్లయ్య, దేవ్ సింగ్ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో సెమిస్టర్ పరీక్షా కేంద్రాల పరిశీలన

**జనగామ మార్చి 12 (ప్రజామంటలు):** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ఈనెల 3వ తేదీ నుండి నిర్వహిస్తున్న 1,3,5 వ సెమిస్టర్ పరీక్షా కేంద్రాలను శనివారం జనగామలో విశ్వవిద్యాలయం అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ జె. మధుకర్, డాక్టర్ ఏ. నరేందర్ పరిశీలించారు. జనగామ జిల్లా కేంద్రంలోని ఎబివి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎస్.ఎస్.ఆర్. డిగ్రీ కళాశాల, ఏకశిల డిగ్రీ కళాశాల, ఆర్.ఆర్.ఎం. డిగ్రీ కళాశాల, సాహితీ డిగ్రీ కళాశాల కేంద్రాలను సందర్శించి ప్రిన్సిపల్ లకు పలు సూచనలు చేశారు.



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కోనాపూర్ శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి అనుబంధ ఆలయము శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత లక్ష్మి వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకలలో భాగంగా శనివారం జరిగిన విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, అంకురారోపణ, అగ్ని ప్రతిష్టాపన, సుదర్శన హవనం, ధ్వజారోహన కార్యక్రమాలు

## ఎమ్మెల్సీ ఎల్. రమణను కలిసిన సేవా బ్యాంక్ సభ్యులు

**జగిత్యాల మార్చి 12 (ప్రజామంటలు):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ ను శనివారం జగిత్యాల సేవ బ్యాంక్ సభ్యులు షోయేబుల్



హాక్, సలహాఉద్దీన్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సేవా బ్యాంక్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను ఎమ్మెల్సీకి వివరించారు. జగిత్యాల పట్టణంలోని సేవా బ్యాంకు బ్రాంచ్ ను సందర్శించాలని సభ్యులు కోరగా త్వరలోనే సందర్శిస్తారని సభ్యులకు ఎమ్మెల్సీ రమణ హామీ ఇచ్చారు.

## రైల్వే కోర్టులో నేషనల్ లోక్ అదాలత్

### 967 కేసుల పరిష్కారం



**సికింద్రాబాద్ మార్చి 12 (ప్రజామంటలు):** బోయిగూడలోని సికింద్రాబాద్ రెండో మెట్రో పాలిటన్ రైల్వే కోర్టు లో శనివారం నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా మొత్తం 967 వివిద కేసులను కక్షిదారుల పరస్పర అంగీకారంతో పరిష్కరించారు. జిల్లా లీగల్ సెల్ అథారిటీ ఛైర్మన్ ఈ.తిరుమల దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమంలో రైల్వే కోర్టు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కాసమల్ల సాయికిరణ్, ఆయా జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, వేలాది మంది కేసు బాధితులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్దే దేశాభివృద్ధికి మూలం : ఎంపీపీ శ్రీలత మహేష్



**కరీంనగర్ రూరల్ మార్చి 12 (ప్రజామంటలు):** కొత్తపల్లి మండలంలోని నాగుల మల్యాల గ్రామంలో ఈజీఎస్ కింద మంజూరైన సిసి రోడ్డు పనులను సర్పంచ్ నాయిని ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తపల్లి మండల ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ హాజరై సిసి రోడ్డు పనులను ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పల్లెలను పట్టుకొమ్మలుగా తీర్చిదిద్దాలని ఒక మంచి ఆశయంతో గ్రామాల్లో అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నారని, ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా మంత్రి గంగుల కమలాకర్ గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సాబీర్ పాషా, సర్పంచ్ నాయిని ప్రసాద్, మండల కో ఆప్షన్ షరీఫ్, ఉప సర్పంచ్ కట్ల సుమలత శ్రీనివాస్, వార్డు సభ్యులు వజ్రవ్వ, సత్తవ్వ, నగేష్, అనిల్, సతీష్, సంపత్, అంజయ్య, కనకయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా కొండ దేవయ్య జన్మదిన వేడుకలు

**చిగురుమామిడి మార్చి 12 (ప్రజామంటలు):** తెలంగాణ మున్నూరు కాపు కుల బాంధవులకు దిక్సూచి అయిన మున్నూరు కాపు ముద్దు బిడ్డ డాక్టర్ కొండ దేవయ్య పటేల్ పుట్టిన రోజు



సందర్భంగా మండలంలోని ఇందుర్తి గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.... మున్నూరు కాపు అభివృద్ధికి నిరంతరం కృషి చేసే విధంగా ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, కొండ దేవయ్య భవిష్యత్తులో మరింతో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం గ్రామశాఖ అధ్యక్షులు చింతపూల అంజయ్య, సీనియర్ జర్నలిస్టు పత్తెం రమేష్ పటేల్, ఉపాధ్యక్షుడు కూన మల్లయ్య, ప్రధాన కార్యదర్శి అప్పాల మల్లయ్య, చింత పూల రవీందర్, మాజీ ఉపసర్పంచ్ చింతపూల నరేందర్, చింతపూల రాజు, మహేందర్, రాజు, ఈశ్వరయ్య, రంగయ్య, మల్లయ్య, లక్ష్మయ్య, కనుకయ్య, వెంకటయ్య, రాజవ్వ,తదితరులు పాల్గొన్నారు.

## కుల, మత భేదం లేకుండా మానవాళికి సేవ చేయాలి

### మౌలానా యహియా నౌమాని పిలుపు

**కరీంనగర్ మార్చి 12 (ప్రజామంటలు):** కుల, మత బేధం లేకుండా ప్రతి ముస్లిం సమాజ సేవ చేయాలని, ప్రతి ధర్మాన్ని గౌరవించాలని, పరమత సహనం పాటించాలని లక్నో కు చెందిన ప్రముఖ ఇస్లామిక్ యూనివర్సిటీ మదర్సా అల్ మహాదుల్ ఆలీ డైరెక్టర్ మౌలనా యహియా నౌమాని పిలుపునిచ్చారు. జమియతుల్ హుఫ్ఫాజ్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఖారా?న గడ్డ మహమూదియా మస్జిద్‌లో నిర్వహించిన ఆధ్యాత్మిక చింతనలో ఆయన మాట్లాడారు. శనివారం గోదాం గడ్డ లోని తాహెరా మస్జిద్ లో ముస్లిం మత గురువుల సమ్మేళనంలో మౌలానా యహియా నౌమాని మాట్లాడుతూ.... కష్టాల్లో ఉన్నవారికి మానవాళికి సేవ చేయడం ఇస్లాం ధర్మంలోని ముఖ్యమైన బోధనలలో భాగమని, పేదలకు సహాయం చేయడం, నిస్సహాయులకు సహాయం చేయడం, ఆపదలో ఉన్నవారి కష్టాలను దూరం చేయడం.ఇదొక



గొప్ప ఆరాధన అన్నారు.

ఈ కార్యక్రమంలో మౌలానా ముసద్దిఖ్ ఖాస్మి, జమియతుల్ హుఫ్ఫాజ్ అధ్యక్షుడు సదర్ ఖాజీ హాఫీజ్ మనబత్ శాఖాన్, ఉపాధ్యక్షుడు హాఫీజ్ జియఉల్లాహ్ ఖాన్, కార్యదర్శి వసిముద్దీన్, కోశాధికారి మౌజ్జమ్ హుస్సేన్ ఫైజీ, హాఫిజ్ ఫరీదుద్దీన్ అంజద్, హాఫిజ్ సాధఖ్ అలీ, హాఫిజ్ రిజ్వాన్, ముఫ్తి షాదబ్ తఖీ, గ్రామీణ ఇమామ్ లు పాల్గొన్నారు.

## గాంధీలో అరుదైన వైద్య చికిత్స

### వరంగల్ యువకుడికి లైవ్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్

### తండ్రి నుంచి కొడుక్కి కిడ్నీ మార్పిడి

**సికింద్రాబాద్ మార్చి 12 (ప్రజామంటలు) :** గాంధీ ఆసుపత్రిలో అరుదైన కిడ్నీ లైవ్ ట్రాన్స్ ప్లాంట్ సర్జరీని వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. వివరాలు ఇవి......వరంగల్ కు చెందిన హరీష్ కుమార్ (30) అనే మెడికల్ రిప్రజింటెటివ్ గత

ఉస్మానియా యూరాలజీ వైద్యులు డా. ప్రసాద్, డా. మల్లికార్జున్ డా. సంతోష్ లు పాల్గొన్నారు.

**లైవ్ ట్రాన్స్ ప్లాంట్‌లు చాలా అరుదు**

**ఫ్రొ.రాజారావు, గాంధీ సూపరింటెండెంట్**

కోవిడ్ పాండమిక్ తర్వాత ఇదే మొదటి కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ అని గాంధీ సూపరింటెండెంట్ ఫ్రొ.రాజారావు మీడియాకు తెలిపారు. ఇంతకు ముందు కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్స్ చేశామని, కాని లైవ్ కిడ్నీ



కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవల గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. హరీష్‌కు కిడ్నీ అవసరం పడటంతో తండ్రి చంద్రమౌళి (55) తన కిడ్నీ ఇవ్వడానికి సమ్మతించడంతో గాంధీ వైద్యులు తండ్రి నుంచి లైవ్ గా కిడ్నీ తీసి, వెంటనే హరీష్ కు ట్రాన్స్ప్లాంట్ చేశారు. కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ లో గాంధీ యూరాలజీ వైద్యులు డా. రవిచందర్, డా. రవి, అనిస్తీషియా వైద్యులు డా. బేబీరాణి, డా. భానులక్ష్మీ, డా. జ్యోత్స్న, నెఫ్రాలజీ వైద్యులు డా. మంజుష, డా. శ్రీకాంత్, డా. స్రవంతి, ట్రాన్స్ ప్లాంట్ చేయడం చాలా అరుదని అన్నారు. కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ సర్జరీని సక్సెస్ గా నిర్వహించిన వైద్య బృందానికి, నర్సింగ్ స్టాఫ్ కు సూపరింటెండెంట్ కంగ్రాట్స్ చెప్పారు. ప్రస్తుతం పేషేంట్, డోనర్ ల ఆరోగ్య పరిస్థితి బాగుందని తెలిపారు. కిడ్నీ సర్జరీలో యూరాలజీ, నెఫ్రాలజీ, అనీస్తీషియా టీమ్ లతో పాటు ఉస్మానియా యూరాలజీ వైద్యులు పాల్గొన్నారు. భవిష్యత్ లో గాంధీ ఆసుపత్రిలో ఇలాంటి సర్జరీలు చేసేందుకు మెడికల్ టీమ్ సిద్ధంగా ఉందన్నారు.

## స్కై పోస్టర్‌ను ఆవిష్కరించిన శేఖర్ కమ్ముల

**సికింద్రాబాద్ మార్చి 12 (ప్రజామంటలు):** ఈ నెల 13 ఆదివారం స్కై ఫౌండేషన్ నిర్వహించబోయే 200 వ అన్నదానం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ప్రముఖ సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల ఆవిష్కరించారు. గత పదేళ్లుగా అనాధలు, అభాగ్యుల సేవలో నిమగ్నమైన స్కై ఫౌండేషన్ నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, వాలంటీర్లు చందన, వినూత్న, జాఫర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## పాడి రైతులకు ఉచిత పశువైద్య శిభిరం ప్రారంభం

**చిల్పూర్ మార్చి12 (ప్రజామంటలు):** మండల కేంద్రము లోని కృష్ణాజిగూడెం గ్రామంలో మహిళ సంఘాలు, పశుమిత్ర డాక్టర్ జక్కుల పద్మ ఆధ్వర్యంలో గ్రామంలోని పాడి రైతులకు ఉచితంగా పశువైద్య శిభిరాన్ని గ్రామ సర్పంచ్ పుట్ట అంజలిదేవి మరియు మండల పశువుల హాస్పటల్ ఇంచార్జి డాక్టర్ దీపక్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దీపక్ మాట్లాడుతూ కృష్ణాజిగూడెం గ్రామంలో గొర్రెలకు, మేకలకు. పాడిపశువులకు, ఏమైన సమస్యలు ఉంటే జక్కుల పద్మ గారి సేవలు స్వాధీనియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల సీసీ శోభ, విఓఏలు, వడ్లకొండ రజిత, కోతి మాధవి, విజయడైరి అధ్యక్షులు సాదం రమేష్, యండి




పయజ్, గోపాల మిత్ర ఏల్ జగ్మాల్, పాడి రైతులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 52 కిలోల గంజాయి పట్టివేత

**జనగామ మార్చి 12 (ప్రజామంటలు):** గత కొద్ది రోజులుగా గంజాయి పై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసిన జనగామ పోలీసులు శుక్రవారం రాత్రి సమయంలో వాహన తనిఖీ చేస్తుండగా షామీర్ పేట్ శివారులో జనగామ నుండి బచ్చన్నపేట వైపునకు వెళ్తున్న టయోటా ఎటియోస్ కారు నెం. టిఎస్ 08 యూబి 9895 గల దానిలో సుమారు 52 కేజీల డ్రై గంజాయిను అక్రమంగా తరలిస్తున్న కారు డ్రైవర్ పోలీసులను చూసి కారు ని దూరంగా నిలిపి పారిపోయారు. కారు తనిఖీ చేయగ గంజాయి కలిగి ఉండడంతో అట్టి కారును సీఐ బాలాజీ వర ప్రసాద్ స్వాధీనము చేసుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.



కరీంనగర్ పట్టణం 49వ డివిజన్ బోయవాడ లో డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, డివిజన్ కార్పొరేటర్ కమల్ జిత్ కౌర్

## పేద కుటుంబాలకు అండగా కొత్తూరి మహేష్

**కొడిమ్యాల మార్చి 12 (ప్రజామంటలు):** నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని కొత్తూరి మహేష్ అన్నారు. జగిత్యాల జిల్లా




కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన పర్లపల్లి నర్సయ్య గత ఆరు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న కొత్తూరి మహేష్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఐదు వేల రూపాయల నగదు, సరుకులు పంపిణీ చేయడం జరిగింది.గతంలో కూడా చాలా నిరుపేద కుటుంబాలకు వారి అవసరతలో అండగా ఉంటూ నెనున్నాననే భరోసా కల్పిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిస్తున్నాడు. లాక్ డౌన్ లో కూడా ఎంతో మంది నిరుపేదలకు ఆపద్బాంధవుడిలా ఆదుకుని మానవత్వాన్ని చాటుకున్నాడు.ఈ కార్యక్రమంలో చిరంజీవి, శ్రీనివాస్, సతీష్, రఘు, దిలీప్, శేఖర్, దేవేందర్, చింటు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి దయాకరరావును కలిసిన జగిత్యాల నేత

**జగిత్యాల మార్చి 12 (ప్రజామంటలు):** పంచాయతీ రాజ్ మినిస్టర్ ఎర్రబెల్లి దయాకరరావును శనివారం తెలంగాణ మాదిగ జేఏసీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మెడపట్ల దుబ్బయ్య కలసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి



ఎర్రబెల్లి దయాకర్ రావు వివాహ వార్షికోత్సవం ను పురస్కరించుకొని నేరుగా మంత్రి నివాసానికి వెళ్లిన దుబ్బయ్య పుష్పగుచ్ఛం అందించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు విద్యార్థి నేతలను ఉద్దేశించి రానున్న ఉద్యోగ ప్రకటనలను సద్వినియోగం చేసుకోవాలని సూచించినట్లు దుబ్బయ్య తెలిపారు. ఆయన వెంట ఓ.యు.జేఏసీ నాయకులు దేవరకొండ నరేష్, దాసరి పురుషోత్తం లు ఉన్నారు.



# ఆగస్ట్ 12న ఏజెంట్‌గా వస్తోన్న అఖిల్


మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ తరవాత ప్రస్తుతం అఖిల్ అక్కినేని సురేందర్ రెడ్డి దర్శకత్వంలో 'ఏజెంట్' సినిమాలో నటిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన అఖిల్ ఫోటోలు, ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమా పైన భారీ అంచనాలను నమోదు చేశాయి. తాజాగా ఈ చిత్ర విడుదల తేదీను ప్రకటిస్తూ మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఏజెంట్' చిత్రాన్ని ఆగస్టు 12న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో అఖిల్ చేతిలో గన్ను పట్టుకొని మాస్ మేకోవర్‌తో స్టైలిష్‌గా ఉన్నాడు. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలకపాత్రలో ఈ చిత్రంలో నటిస్తున్నాడు. సాక్షీ వైద్య హీరోయిన్‌గా నటిస్తుంది. ఏకే ఎంట్టంల్గ÷నమెంట్స్ సంస్థతో కలసి సురేందర్ రెడ్డి ఈ చిత్రాన్ని స్వీయ నిర్మాణంలో తెరకెక్కిస్తున్నాడు. 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్' సినిమాతో ఫామ్‌లోకి వచ్చిన అఖిల్ ఆ సక్సెస్‌ను కంటిన్యూ చేయాలని భావిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న 'ఏజెంట్' సినిమాలో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం కోసం అఖిల్ తన దేహాన్ని సానపెట్టాడు. ఇదివరకే మేకర్స్ అఖిల్ ఫోటోలను విడుదల చేశారు. 6 ప్యాక్ బాడీతో కండలు తిరిగిన దేహంతో అఖిల్ మాస్ మేకోవర్‌తో ప్రేక్షకులను అలరించడానికి సిద్దమైయ్యాడు. ఈ చిత్రం తర్వాత అఖిల్ బాలీవుడ్ నిర్మాత, దర్శకుడు కరణ్ జోహార్‌తో సినిమా చేయనున్నట్లు సమాచారం. ఈ చిత్రం పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్నట్లు టాక్. బాలీవుడ్ దర్శకుడు ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు టాక్. ఈ చిత్రంలో అఖిల్‌కు జోడిగా జాన్వీ కపూర్‌ను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.



# తనపై కుట్రతో చీటింగ్ కేసు నమోదు

## బెల్లంకోడ్ సురేశ్ వెల్లడి

ప్రముఖ టాలీవుడ్ నిర్మాత బెల్లంకొండ సురేశ్, అతని తనయుడు, హీరో బెల్లంకొండ శ్రీనివాస్‌పై చీటింగ్ కేసు నమోదైన విషయం తెలిసిందే. సినిమా తీయడానికి డబ్బులు అవసరమంటూ తన దగ్గర నుంచి రూ.85 లక్షలు తీసుకుని ఇప్పటికీ తిరిగి ఇవ్వడం లేదంటూ బంజారా హిల్స్‌కు చెందిన శరణ్ అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. ప్రస్తుతం ఈ ఇష్యూ టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ చీటింగ్ కేసుపై బెల్లంకొండ సురేశ్ స్పందించారు. తనను, తన ఫ్యామిలీని ఇబ్బంది పెట్టేందుకు కొంత మంది పన్నిన కుట్రలో భాగంగా చీటింగ్ కేసు నమోదైందని ఆయన ఆరోపించారు. శరణ్ తనకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని తెలిపారు. 'కొంతమంది కావాలనే నాపై, నా కొడుకుపై కుట్ర చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. శరణ్ నాకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. డబ్బులు ఇచ్చినట్టు సాక్ష్యాలు ఉంటే పోలీసులకు ఇవ్వాలి. శరణ్‌తో కలిసి కొంతమంది వ్యక్తులు కుట్ర పన్నారు . నాకు డబ్బులు ఇచ్చినట్టు సాక్ష్యాలు బయటకు పెట్టక పోతే పరువునష్ట దావా వేస్తా .బెల్లంకొండ ఫ్యామిలీ ఎదుగుదల చూడలేకనే కేసులు పెడ్తున్నారు. శరణ్ ను లీగల్ గా ఎదుర్కొంటా. నాకు కోర్టు నుండి కాని సీసీఎస్ నుండి ఎలాంటి నోటీసులు రాలేదు. నా పై ఆరోపణలు చేసిన వ్యక్తికే నోటీసులు ఇచ్చారు.నా పై చేసిన ఆరోపణల పై ఆధారాలు ఉంటే ఇవ్వాలని శరణ్ కు నోటీసులు ఇచ్చారు. శరణ్ది మా ఊరే. పదేళ్ల క్రితం పరిచయ మయ్యాడు. సినిమా టికెట్ల కోసం అప్పు డప్పుడు ఫోన్ చేస్తూ ఉండేవాడు. ఇప్పుడు బ్లాక్ మెయిల్ ల్లో భాగంగానే ఇలా నాపై ఆరోపణలు చేస్తున్నాడు. అనవసరంగా నా కొడుకు పేరును బ్లేమ్ చేస్తున్నాడు. అతన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు'అని బెల్లంకొండ అన్నారు.





# పేలవంగా ధనుష్ మారన్

కోలీవుడ్ స్టార్ ధనుష్ కథకు మంచి ప్రాధాన్యమున్న సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తారన్న విషయం తెలిసిందే. అయితే కొన్నిసార్లు స్టార్స్ స్క్రిప్ట్‌ల ఎంపిక విషయంలో తప్పటడుగులు వేస్తూ ఉంటారు. తాజాగా ధనుష్ కూడా అలాగే చేసినట్టున్నాడు. మార్చ్ 11న ధనుష్ నటించిన 'మారన్' అనే చిత్రం నేరుగా డిజిటల్ రిలీజ్ అయ్యింది. శుక్రవారం నుండి ఈ మూవీ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రసారం అవుతోంది. కార్తీక్ నరేన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మాళవిక మోహనన్ కథానాయికగా నటించింది. ఈ చిత్రం ప్రేక్షకులను పూర్తిగా నిరాశ పరిచిందనే చెప్పాలి. అసలు కంటెంట్ ఏమాత్రం స్ట్రాంగ్ గా లేని ఈ సినిమాకు ధనుష్ ఎలా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడా ? అని ఆయన అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి సినీ ప్రియులనే కాకుండా ఆయన అభిమానులను కూడా పూర్తిగా నిరాశ పరిచింది. హత్యకు గురైన ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ రామ్ అనే వ్యక్తి కొడుకు పాత్రలో ధనుష్ నటించాడు. సినిమా అంతా మిస్టరీ గురించే. అయితే ఓజీజీసజీని అంత ఆసక్తికరంగా సాగకపోవడం, అందులో ధనుష్ పాత్రను పేలవంగా వ్రాసి, ప్రదర్శించడం ఆయన అభిమానులకు అస్సలు నచ్చలేదు. చిత్రం 2 గంటల 10 నిమిషాల పాటు ఉంటుంది. కానీ అంతసేపు సినిమాను చూడడం చాలా కష్టం అంటూ ధనుష్ ను ట్రోల్ చేస్తున్నారు నెటిజన్లు. ఇంత బలహీనమైన స్క్రిప్ట్ ను ధనుష్ ఎంచుకున్నందుకు తీవ్రంగా ట్రోలింగ్ ను ఎదుర్కొంటున్నాడు ధనుష్.



# డిఫరెంట్‌గా ఉపేంద్ర సినిమా

కమర్షియల్ సినిమాల్లోనూ కొత్త తరహా కాన్సెప్టుల్ని టచ్ చేస్తూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు ఉపేంద్ర. ఆయన సినిమాలంటే కన్నడలోనే కాదు, తెలుగులోనూ స్పెషల్ క్రేజ్ ఉంది. ప్రస్తుతం 'కబ్జ' అనే ప్యాన్ ఇండియా మూవీలో నటిస్తున్న ఉపేంద్ర, నిన్న మరో భారీ చిత్రాన్ని అనౌన్స్ చేశారు. దీనికి ఆయనే దర్శకుడు కూడా. ప్రముఖ ఆడియో కంపెనీ లహరి మ్యూజిక్ నిర్మిస్తోంది. 'ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉపేంద్ర కథను సృష్టించింది మీరే. ముప్ఫై మూడేళ్ల పాటు డైలాగ్స్, స్క్రీన్ ప్లే రాసింది మీరే. ఈలలు, చప్పట్లతో దర్శకత్వం వహించిందీ మీరే. అలాంటి గొప్ప అభిమానులకు ఈ సినిమాని అంకితమిస్తున్నాను' అని ట్వీట్ చేశారు ఉపేంద్ర. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో కొమ్ములు తిరిగిన గుర్రంపై ముసుగుతో కనిపిస్తున్న ఉపేంద్ర లుక్ ఆసక్తికరంగా ఉంది. మండుతున్న గుర్రపు నాడా 'యు' ఆకారంలో కనిపించడాన్ని బట్టి ఈ సినిమా టైటిల్ ఇదేననిపిస్తోంది. గతంలో ఎ, ఓం, ష్ లాంటి షార్ట్ టైటిల్స్‌తో ఉపేంద్ర సినిమాలొచ్చిన విషయం తెలిసిందే. అందుకే ఈ సినిమాకి కూడా సింగిల్ లెటర్ టైటిల్‌ని ఫిక్స్ చేసి ఉండొచ్చని అంచనా. ఈ యాక్షన్ అడ్వెంచరస్ మూవీని కన్నడతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లోనూ రూపొందిస్తున్నారు.

# భారీ చిత్రాల నిర్మాణంపై దానయ్య దృష్టి

మెగా హీరోలతో భారీ చిత్రాలను ప్లాన్ చేస్తున్నారు డీవీవీ దానయ్య. ఆయన నిర్మాణంలో దర్శక ధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి.. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఎన్.టి.ఆర్ హీరోలుగా నిర్మించిన పాన్ ఇండియన్ సినిమా ఆర్ఆర్ఆర్ ఈనెల 25వ తేదీన భారీ స్థాయిలో రిలీజ్ అవుతోంది. ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలను నిర్మిచేందుకు దానయ్య ప్లాన్ చేస్తున్నారట. అదికూడా మెగా హీరోలతో అని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి, వెంకీ కుడుముల ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. త్వరలో ఈ సినిమాను సెట్స్ మీదకు తీసుకురానున్నారు.

ఇక రామ్ చరణ్, ఎన్.టి.ఆర్ హీరోలుగా భారీ మల్టీస్టారర్ ఆర్ఆర్ఆర్ నిర్మించిన దానయ్య..చరణ్ హీరోగా ప్రశాంత్ డైరెక్టర్‌గా ఓ యాక్షన్ సినిమాను నిర్నించనున్నారు. ఇటీవలే దీనికి సంబంధించిన చర్చలు కూడా జరిగాయి. ఇవి మాత్రమే కాకుండా పవన్ కళ్యాణ్ హీరోగా ఓ సినిమాను నిర్మిస్తారట. దీనిని తేరి చిత్రానికి రీమేక్‌గా రూపొందించనున్నట్టు, త్రివిక్రమ్ డైలాగ్స్- స్క్రీన్ ప్లే అందించనున్నారని సమాచారం. మరి దీనికి సంబంధించిన అఫీషియల్ కన్‌ఫర్మేషన్ ఎప్పుడొస్తుందో చూడాలి. కాగా, ప్రభాస్, మారుతిల కాంబోలో కూడా దానయ్య ఒక సినిమాను త్వరలో ప్రకటించనున్నారు.



# ఓవర్సీస్‌లో మంచి టాక్ సొంతం చేసుకున్న రాధేశ్యామ్


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, పూజా హెగ్డే జంటగా, రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో రూపొంది తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన అద్భుతమైన ప్రేమకథ రాధే శ్యామ్. ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమాకు అన్ని చోట్ల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. దాదాపు 10 ఏళ్ళ తర్వాత ప్రభాస్ నుంచి వచ్చిన ఈ ప్రేమ కథకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా ఓవర్సీస్‌లో రికార్డు ఓపెనింగ్స్ సాధించింది. దీంతో హాలీవుడ్ సినిమాలతో పోటీపడి మరీ అద్భుతమైన వసూళ్లు సాధించింది రాధే శ్యామ్ అని అభిమానులు చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నార్త్ అమెరికాలో మరికొన్ని స్క్రీన్స్ యాడ్ చేశారు. అక్కడ సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. తెలుగులో మంచి ప్రేమ కథ చూసి చాలా రోజులైంది. సౌత్‌లో మరీ ముఖ్యంగా మన తెలుగులో ఇప్పటి వరకు ఇంత భారీ బ్జడెట్‌తో వచ్చిన ప్రేమ కథ మరొకటి లేదు. ఙాధే శ్యామ్ మాంచి విజువల్ ఫీస్ట్ అని అందరూ చెప్పుకోవడం ఆసక్తికరం. ప్రభాస్ లుక్స్, స్టైలింగ్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ. ప్రభాస్, పూజ హెగ్డే మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా వర్కవుట్ అయింది. ఈ సినిమాకు మరో ప్రధానమైన ప్లస్ పాయింట్ విజువల్ ఎఫెక్ట్స్. క్లైమాక్స్ అత్యద్భుతంగా ఉంది. సాధారణంగా ప్రేమ కథల్లో ఈ తరహా క్లైమాక్స్‌ను ఎవరూ ఊహించరు. అదే ఇప్పుడు ఈ సినిమాకు బాగా కలిసొచ్చింది. విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో నిర్మాతలు ఖర్చుకు వెనకాడలేదు. జస్టిన్ ప్రభాకరన్ తనపై దర్శక నిర్మాతలు పెట్టిన నమ్మకాన్ని వందకు వంద శాతం ప్రూవ్ చేసుకున్నాడు. అద్భుతమైన పాటలు ఇచ్చాడు. తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ సినిమాకు బ్యాక్ బోన్. కేవలం ఒకే సినిమా అనుభవం ఉన్న దర్శకుడు రాధాకృష్ణ కుమార్.. ఇలాంటి భారీ బ్జడెట్ పాన్ ఇండియా లవ్ స్టోరీని చాలా బాగా హ్యాండిల్ చేశాడు. ఒకవైపు ప్రభాస్ ఇమేజ్ బ్యాలెన్స్ చేసుకుంటూ.. మరోవైపు తాను రాసుకున్న కథకు సరిగ్గా న్యాయం చేశాడు రాధాకృష్ణ. అందమైన కథ.. ఆకట్టుకునే స్క్రీన్ ప్లే.. వినసొంపైన సంగీతం అన్ని కలిపి అద్భుతమైన థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఇచ్చే లవ్ స్టోరీ రాధే శ్యామ్ అని అభిమానులు, ప్రేక్షకులు అంటున్నారు.



# ఢిల్లీ మహిళా కమిషన్‌ను సందర్శించిన యామీ గౌతమ్

## మహిళల భద్రతపై చైర్‌పర్సన్‌తో చర్చ

బాలీవుడ్ ముద్దుగుమ్మ యామీ గౌతమ్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. బీటౌన్‌లో మంచి గుర్తింపు పొందిన ఈ అమ్మడు తాజాగా నటించిన చిత్రం 'ఏ థర్స్‌డే' మంచి విజయాన్ని సాధించింది. ఇందులో లైంగిక వేధింపులకు గురైనా బాధితురాలి పాత్రలో నటించి ప్రేక్షకులతోపాటు విమిర్శకులను సైతం మెప్పించింది యామీ గౌతమ్. అంతేకాకుండా నిజ జీవితంలో కూడా అత్యాచార వేధింపులకు గురైన మహిళల భద్రత కోసం, వారికి పునరావాసం కల్పించేందుకు మజ్లీస్, పారి పీపుల్ ఎగైనెస్ట్ రేప్ ఇన్ ఇండియా అనే రెండు ఎన్‌జీవో సంస్థలతో కలిసి పనిచేస్తోంది. ఈ క్రమంలోనే యామీ గౌతమ్ ఢిల్లీ మహిళా కమిషన్ కార్యాలయానికి వెళ్లింది. ఆమెతోపాటు సినిమాలోని తనతోపాటు నటించిన హీరోయిన్ నేహా ధూపియా కూడా ఉంది. వీరిద్దరూ కలిసి ఢిల్లీ మహిళా కమిషన్‌ను సందర్శించారు. కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్‌తోపాటు ఇతర అధికారులతో చర్చించారు. ఢిల్లీలో మహిళల భద్రత, భరోసా కోసం వారు చేపట్టిన వివిధ కార్యాక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా మహిళలపై హింసకు సంబంధించిన ఫిర్యాదులు నమోదు చేసేందుకు ఉన్న 181 హెల్ప్‌లైన్ నంబర్, దాని పనితీరు గురించి వివరంగా తెలుసుకున్నారు. ఈ హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు అందిన వెంటనే సత్వర చర్యలు తీసుకునేందుకు పెట్రోల్ వ్యాన్‌లు పంపిస్తారని తెలిసి సంతోషం వ్యక్తం చేశారు. తన సినిమాలో చూపించినట్లు మహిళల భద్రత కోసం చేసిన కఠినమైన చర్యలు తీసుకోవడం ఆనందంగా ఉందని యామీ తెలిపారు. ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్, ఇతర అధికారులను కలవడం సంతోషంగా ఉందన్నారు. మహిళల భద్రత కోసం ఈ బృందం చూపిన చొరవపట్ల అభినందనలు తెలిపారు. ఈ విషయాన్ని తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో షేర్ చేశారు యామీ గౌతమ్. కాగా యామీ గౌతమ్, నేహా ధూపియా నటించిన 'ఏ థర్స్‌డే' చిత్రం ఫిబ్రవరి 17 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.





# మెగాఫోన్ పట్టిన మోహన్ లాల్

అరవయ్యొక్కేళ్ల వయసులోనూ ఒకేసారి ఆరు సినిమాలకి వర్క్ చేస్తూ యంగ్ హీరోలను ఇన్‌స్పైర్ చేస్తున్నారు మోహన్‌లాల్. వాటిలో ఒకదానికి డైరెక్షన్ కూడా చేయడం విశేషం. 'బారోజ్' అనే ఫ్యాంటసీ అడ్వెంచరస్ మూవీ కోసం మెగాఫోన్ పట్టారు మోహన్‌లాల్. పృథ్వీరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్న ఈ మూవీ షూటింగ్ చాలా రోజుల క్రితమే మొదలయ్యింది. అయితే మోహన్‌లాల్‌కి ఉన్న కమిట్‌మెంట్స్‌తో పాటు కొవిడ్ తీవ్రత మరోసారి పెరగడంతో బ్రేక్ పడింది. ఇప్పుడు పరిస్థితులు చక్కబడటంతో తిరిగి షూట్‌ను స్టార్ట్ చేసినట్లు టీమ్ కన్‌ఫర్మ్ చేసింది. డైరెక్టర్‌గా, లీడ్ యాక్టర్‌గా చకచకా వర్క్ చేస్తూ సెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరిలో మోహన్‌లాల్ ఎనర్జీని నింపుతున్నారని యూనిట్ సభ్యులు అంటున్నారు. మరోవైపు టిను పప్పచ్చాన్ డైరెక్షన్‌లో కూడా నటించడానికి రెడీ అవుతున్నారట లాల్. ఇక త్వరలో మొదలు కానున్న మలయాళ బిగ్‌బాస్ కొత్త సీజన్‌కి కూడా ఎప్పటిలా హోస్ట్‌గా వ్యవహరిం చేందుకు రెడీ అవుతున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com